జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 15 సంచిక 41 విశాఖపట్నం బుధవారం 19 అక్టోబరు 2022 8 పేజీలు వెల : 5.00




## ఏపీకీ అమరావతే రాజధాని

### కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్



అమరావతి: గాంధీని పోలవరం నిర్వాసిత రైతులు కలిశారు. తమకు జరిగిన అన్యాయాన్ని రాహుల్‌కు వివరించారు. పోలవరం నిర్వాసిత రైతులకు అండగా ఉంటానని రాహుల్ గాంధీ వారికి హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుచేస్తామని భరోసా ఇచ్చారు. ఏపీకి అమరావతే ఏకైక రాజధాని అని పేర్కొన్నారు. అమరావతి రైతుల పోరాటానికి సంఘీభావంగా.. వీలైతే అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొంటానని తెలిపారు.

## అమరావతిపై సుప్రీంలో విచారణ ప్రారంభం..



న్యూఢిల్లీ:ఏపీ రాజధాని అమరావతి పై దాఖలైన పిటిషన్‌లపై సుప్రీం కోర్టులో విచారణ ప్రారంభమైంది. మంగళవారం సీజేఐ జస్టిస్ యుయు లలిత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. అమరావతిని రాజధానిగా కొనసాగించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఉన్నతన్యాయస్థానంలో పలువురు రైతులు పిటిషన్ దాఖలు చేశారు. ఇదే వ్యవహారానికి సంబంధించి హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ఇప్పటికీ రిజిస్ట్రీలో డిఫెక్ట్స్‌లో ఉండగా... పలువురు రైతులు దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ యుయు లలిత్, అజయ్ రాస్తోగి, రవీంద్ర భట్ ధర్మాసనం విచారణ జరుపుతోంది.

## ఈ నెల 25న పాక్షిక సూర్యగ్రహణం..



చెన్నై : ఈ నెల 25న పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడనున్నది. ఈ గ్రహణం పశ్చిమ రష్యా, కజకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో కనిపించనున్నదని తమిళనాడు సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ తెలిపింది. అయితే, భారత్‌లో చెన్నైతో పాటు పలు ప్రాంతాల్లో పాక్షిక గ్రహణాన్ని వీక్షించవచ్చని పేర్కొంది. సూర్యగ్రహణం సాయంత్రం 5.14 గంటలకు ప్రారంభమై.. 5.44 గంటలకు ముగియనున్నది.రష్యా, కజకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 80శాతం దృశ్యమానత ఉంటుందని, ఐరోపా, ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో పాక్షిక గ్రహణం కనిపిస్తుందని తమిళనాడు సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ పేర్కొంది. కంకణాకార గ్రహణాల సమయంలో సూర్యుడిని నేరుగా చూడడం సురక్షితం కాదని, గాగుల్స్ తదితర పరికరాలను వినియోగించి చూడాలని సూచించింది.ఇదిలా ఉండగా.. సాక్షిక సూర్యగ్రహణం ఈ ఏడాది జూన్ 21న ఏర్పడిన విషయం తెలిసిందే. అలాగే ఈ నెల 28న చంద్రగ్రహణం ఏర్పడనున్నది. సాయంత్రం 5.38 గంటలకు ప్రారంభంకానున్నది. చంద్రోదయ సమయంలోనే గ్రహణం ఏర్పడుతుండడంతో గ్రహణం కనిపించే అవకాశాలు లేవని సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ వివరించింది.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం...

# కలిసి పోరాటం

### చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో పవన్ కల్యాణ్‌ను కలిసిన అనంతరం ఇద్దరూ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ''ఎయిర్‌పోర్టు నుంచి వస్తూ పవన్ ఇక్కడున్నారని తెలిసి నేరుగా వచ్చా. ముందుగా ఎవరికీ చెప్పలేదు. పవన్‌ను కలిసి సంఘీభావం తెలిపేందుకే వచ్చా. నాగరిక ప్రపంచంలో, ప్రజాస్వామ్యంలో విశాఖలో జరిగిన తీరు చూస్తే బాధేస్తోంది. పవన్ కల్యాణ్ విశాఖలో కార్యక్రమం పెట్టుకునేందుకు వెళ్తే పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరం. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక ఉన్మాది పాలనలో పైశాచిక ఆనందం కోసం తప్పుడు పనులు చేసే పరిస్థితికి వచ్చారు"

"ఒక పోలీసు అధికారి వాహనం ఎక్కి నడిరోడ్డుపై పవన్‌ను నిలబెట్టే పరిస్థితి. దారిపొడవునా లైట్లు తీసి చీకట్లో పంపించారు. తప్పుడు కేసులు పెట్టి బెదిరించి.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. మూడున్నరేళ్లుగా దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారు. వైకాపా వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజాస్వామ్యం లేకపోతే రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత లేదు. రాజకీయ పార్టీలు లేకపోతే ప్రజా సమస్యలపై ఎవరు పోరాడతారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వైకాపా లాంటి నీచమైన పార్టీని ఎప్పుడూ చూడలేదు. జగన్ పైశాచిక ఆనందం శాశ్వతం కాదు"

**కలిసి రావాలని పవన్ కల్యాణ్‌ను కోరాం..**

''విశాఖ ఘటన నేపథ్యంలో మనసు బాధపడి తప్పకుండా పవన్‌ను కలిసి సంఘీభావం తెలపాలని ఇక్కడికి వచ్చా. తెదేపా కార్యాలయంపై దాడి చేసి మాపైనే కేసులు పెట్టారు. ఇంత కన్నా దారుణం ఇంకేమైనా ఉంటుందా? ముందు రాజకీయ పార్టీల మనుగడ కాపాడుకుందాం. ఆ తర్వాత ప్రజాసమస్యలపై పోరాడుదాం. అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలను కలిసి చర్చిస్తాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం మా కర్తవ్యం. కొంతమంది పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కలిసి రావాలని పవన్ కల్యాణ్‌ను కోరాం. బయటకు వచ్చి మాట్లాడే స్వేచ్ఛ ఎవరికైనా ఉందా? సమస్యలపై ధైర్యంగా చెప్పుకొనే పరిస్థితి ఎవరికీ లేదు'' అని చంద్రబాబు అన్నారు..

**ఎవరెలా పోటీ చేస్తారో పరిస్థితిని బట్టి ఉంటుంది..**

"ముందుగా ప్రజాస్వామ్య పరిరక్షణ ముఖ్యం.. ఆ తర్వాత ఎవరెలా పోటీ చేస్తారో అప్పటి పరిస్థితి బట్టి ఉంటుంది. మీడియాకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఉందా? ఆడబిడ్డలకు రక్షణలేదు. ఇన్నాళ్లు రాజకీయం చేసిన నేనే ఆలోచించి మాట్లాడాల్సిన పరిస్థితి కల్పించారు. అన్యాయానికి గురైన కౌలు రైతులకు ఆర్థిక సాయం చేసే స్వేచ్ఛ పవన్‌కు లేదా? ఆయన రాష్ట్రానికి పౌరుడు కాదా? విశాఖ వెళ్లకూడదా? ప్రభుత్వమే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ .. తిరిగి ప్రతిపక్షంపైనే కేసులు పెడతారా? రాజకీయ నేతలకే రక్షణ లేకుంటే.. సామాన్యులకు ఏది. మనుషులను నిర్వీర్యం చేసేందుకు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. పవన్ కల్యాణ్‌కు తిట్లు తినే అలవాటు లేదు.. రాజకీయాల్లోకి వచ్చి తిట్లు తింటున్నారు. ఇప్పుడు పవన్ బరస్ట్ అయ్యారు. వైకాపా ఎంపీ రఘురామ కృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు నేనే స్పందించా. లేకుంటే ఆరోజు రఘురామను చంపేసేవారు" అని చంద్రబాబు అన్నారు..

**ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి: పవన్ కల్యాణ్..**

"విశాఖలో జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న క్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపేందుకు వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు. రాజకీయ పార్టీలు నడిపే వ్యక్తులను నలిపేస్తామంటే ఎలా? తెదేపా, జనసేనకే కాదు.. మా మిత్రపక్షమైన భాజపాకు కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరముంది. ఎన్నికల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయమిది. ఎన్నికలకు ఎలా వెళ్లాలనే విషయం ఒక్కరోజులో తేలేది కాదు. వైకాపాతో పోరాటం చేసేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నాం. ముందుగా న్యాయ, రాజకీయ పోరాటం చేస్తాం. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే మా ఉద్దేశం" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## కేదార్‌నాథ్‌లో కూలిన హెలికాప్టర్.. ఆరుగురు మృతి



డెహ్రాడూన్: కేదార్‌నాథ్‌కు భక్తులతో వెళుతున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. ఇద్దరు పైలెట్లతో పాటు మొత్తం ఆరు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఫటా నుంచి భక్తులతో హెలికాప్టర్ బయలుదేరింది. హెలికాప్టర్ కూలిన ప్రదేశంలో భారీగా పొగలు వ్యాపించాయి. చెల్లాచెదురుగా హెలికాప్టర్ శిథిలాలు పడి ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి రెస్క్యూ సిబ్బంది వెళ్లినట్లు అధికారులు చెప్పారు.ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల్లో జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్ ఉన్న విషయం తెలిసిందే. సాధారణంగా వేసవి కాలం నుంచి ఆలయం దర్శనం కోసం తెరి ఉంచుతారు. దీపావళి వరకు ఈ ఆలయంలో భక్తులకు దర్శనాలు ఉంటాయి.

## న్యాయమూర్తులు.. రాజకీయాలు చేస్తున్నారు: కిరణ్ రిజిజు




ఢిల్లీ: కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు న్యాయమూర్తులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులు తమ తమ ఉద్యోగాలను వదిలేసి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కొలీజియం ద్వారా జరుగుతున్న జడ్జిల నియామక ప్రక్రియలో మార్పులు రావాలన్నారు. అహ్మదాబాద్‌లో ఆర్ఎస్ఎస్ మ్యాగజైన్ పాంచజన్య నిర్వహించిన 'సాబర్మతి సంవాద్' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ కిరణ్ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులను తక్కువ చేసి మాట్లాడటం పట్ల న్యాయమూర్తులతోపాటు న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది తీవ్రంగా నిరసిస్తున్నారు.న్యాయవ్యవస్థ కార్యకలాపాలు పారదర్శకంగా లేవని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. అక్కడ చాలా రాజకీయం జరుగుతున్నదని, ఈ రాజకీయం బయటికి కనిపించదు, అయితే ఇక్కడ అనేక విభేదాలు, ఫ్యాక్షనిజం కూడా కనిపిస్తున్నదని ఆరోపించారు. న్యాయమూర్తులు న్యాయం చేయడానికి బదులు కార్యనిర్వాహకులుగా వ్యవహరించాలని చూస్తే తాము మొత్తం వ్యవస్థనే పునఃపరిశీలించాల్సి ఉంటుందని రిజిజు హెచ్చరించారు . సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థలో రాజకీయాలకు తావులేదన్న రిజిజు.. దేశంలో న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులను నియమించే ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేదని, కేవలం మన వద్దనే ఆచరణలో ఉన్నదని చెప్పారు. ఈ విధానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తులను నియమించడం కేంద్ర ప్రభుత్వం పని అని, అయితే 1998లో సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థను ప్రారంభించిందని కేంద్ర మంత్రి రిజిజు చెప్పారు.



# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నూతన నియమితులైన జిల్లాల వారి కార్యావర్గానికి దిశానిర్దేశం చేసిన ఎపి ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తన అనుబంధ సంఘాలకు నూతన కార్యవర్గాన్ని నియమించు కొని బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్బంగా పార్స్ ఎపి ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి నూతనంగా నియమితులైన వారికి దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 24,25 వ తేదీలలో రాజమండ్రీ, ఏలూరు పార్స్ సమావేశాలకు హాజరు అవుతున్నానని,ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో శర వేగంగా 5000 మంది సభ్యత్వం పూర్తి చేయాలని ఆ తదుపరి వెంటనే తమ తమ నియోజక వర్గాలలో అన్ని కమిటీల సమావేశం ఏర్పాటు చెయ్యాలన్నారు.మీకు అండగా అద్వకేట్స్ బృందం ,మరో



వక్క మీడియా ( స్నేహ టీవీ,అంబేద్కర్ మాస్టర్ కీ టీవీ చానెల్ మరియు ప్రజా పాలన దిన పత్రిక)ఉందన్నారు.మిగిలిన అన్ని అసెంబ్లీ,మండలాలకు రాజకీయ మరియు 52 అనుబంధ విభాగాల్లో వనిచేసే కార్య కర్తలను గుర్తించాలని సూచించారు. బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణం జరుగుతున్నద న్నారు. ఈ లక్ష్య సాధనలో ఎం ఎ ఎం అనే ముఖ్య సూత్రాన్ని మనం కచ్చితంగా గా పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. పట్టుదల, సంకల్పం, నిస్వార్ధత, నిబద్ధత,నిజాయితీ తో పనిచేసే సామాజిక సేవా కార్య కర్త లకు, అభ్యుదయ,ప్రగతి శీల శక్తులను పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆహ్వానం పలుకుతుందని, ఫూలే,అంబేడ్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ పార్స్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

నూతనంగా బాధ్యతలు తీసుకున్న పార్స్ అనుబంధ సంఘాల నాయకుల వివరాలు...

1 నర్సాపూర్ పార్ల వెంట్ ప్రెసిడెంట్ బి:దొంగ సత్యనారాయణ( సత్తి బాబు) ..

2భీమవరం అసెంబ్లీ కార్యదర్శి..కోయ పద్మారావు

3.భీమవరం మున్సిపాలిటీ ప్రెసిడెంట్..మల్లుల నాగేంద్ర కుమారి

4.భీమవరం మున్సిపాలిటీ కార్య దర్శి..పుల కంఠం లలిత

5.అడ్వకేట్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు..యేలేటి న్యూటన్

6 నర్సాపూర్ పార్లమెంట్ ఎన్జీవో విభాగం ప్రెసిడెంట్..ఘంటా రాజ్ కుమార్

7.నర్సాపూర్ పార్లమెంట్ మహిళా విభాగం ప్రెసిడెంట్..జె. సత్య సుధామ

8.నర్సాపూర్ పార్లమెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ప్రెసిడెంట్..బి. జార్జ్ రాజు

9.నర్సాపూర్ పార్లమెంట్ మహిళా సైనిక దళ్ అధ్యక్షురాలు..బందేల ప్రమీల

10. అద్వకేట్స్ విభాగం ఉండి అసెంబ్లీ ప్రెసిడెంట్..బి.సునీల్ కుమార్

11. వీర వాసరం మండలం..కార్మిక సంఘం అధ్యక్షుడు .. కదలి వీరాస్వామి

12.భీమవరం అసెంబ్లీ కార్ల సంఘం ప్రెసిడెంట్..బీర పాల్ రాజు

13.వీర వాసరం మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు కదలి రేణుక దేవి

14 తుందుర్రు ఎంపీటీసీ ..వ్యవసాయ దారుల విభాగం ప్రెసిడెంట్ ఎం.కమల రాజు

15. ఉండి అసెంబ్లీ కార్య దర్శి.. గుత్తుల విజయ్ కుమార్

16.ఆచంట అసెంబ్లీ ప్రెసిడెంట్..బాలం పెద బాబు.

17.ఆచంట అసెంబ్లీ కార్య దర్శి..గుబ్బల రామ కృష్ణ.

## రంపయర్రం పాలెంలో ఘనంగా జ్యోతుల నెహ్రు పుట్టిన రోజు వేడుకలు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 18: తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామం లో తెలుగదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ సత్యం వెంకటేశ్వరరావు (పెద్దబ్బులు) ఆధ్వర్యం లో ఆపర భగీరథుడు బడుగు బహీనవర్గాల అశా జ్యోతి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుక నిర్వహించారు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాము ,దొడ్డ విజయ్ , నారా ప్రసాద్, సర్పంచ్ భాదంపుడి హర్షిత ప్రకాష్ , నందం పాపారావులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్వీట్స్ మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు బి. సీతారామయ్య,పప్పు రాఘవులు, నారాల మురళి, కాళ్ళ గంగేశ్వరావు,పప్పు రాంబాబు,దాకారపు గంగబాబు, గారబోయిన కృష్ణ, గంటా చిలకయ్య,కోరుకొండ సత్తిబాబు యర్రా రాంబాబురమణ మాస్టర్,బొరుసు బుల్లిబాబు,గోలి రాజు,కాళ్ళ వెంకి, ఎన్ఆర్ఎం విజ్జు, కసిరెడ్డి శ్రీనుఉంగరాల శ్రీను, చిక్కిరెడ్డి కటయ్యా,గుల్లింకల రాజా,దొడ్డ పెద్ద కాపు నవనాసి గణపతి,పంతం వీరబాబు గంధం బుజ్జి ,వరసాల గుబ్బరాజు,దేవరపు పెద్దా,ఉడకాల గోవింద్, నోట్ల చిన్ని ఈ కార్య క్రమం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో ముఖ్యమంత్రి కార్యక్రమం విజయవంతం చేయాలి -మంత్రి జోగి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

మచిలీపట్నం / అవనిగడ్డ : అక్టోబర్ 18 ప్రజాపాలనముఖ్యమంత్రి అవనిగడ్డ కార్యక్రమం విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు.మంగళవారం అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనసందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలసి అధికారులతో సమావేశం నిర్వహించిముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రిపర్యటనకు ఇంకా రెండు రోజులే సమయం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండి వారికి కేటాయించినవిధులు సక్రమంగా నిర్వహించి పెడనలో ముఖ్యమంత్రి కార్యక్రమం విజయవంతం చేసినట్లుగా ఇక్కడ కూడావిజయవంతం గావించాలన్నారు. షరతులు గల పట్టా భూములు నిషేధిత జాబితా నుండి తొలగించే ఈ కార్యక్రమానికి రైతులే లబ్దిదారులని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా లబ్దిదారులను గుర్తించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. ఉదయం 9 గం.లకే సభాస్థలికి చేరుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి బస్సు సభాస్థలి వరకు వచ్చి లబ్దిదారులను దించి పార్కింగ్ కు వెళ్లేలాచూడాలన్నారు. హెలిప్యాడ్ నాగాయలంక రూట్లో ఉన్నందున అటువైపు నుండి వచ్చే బస్సులు ముందుగాచేరుకోనేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లు చాలావరకుపూర్తయ్యాయని, బ్యాలెన్స్ పనులన్ని వేగవంతం గావించి ఈరోజు రాత్రిలోగా పూర్తి చేయాలన్నారు. వేదికతోసహా గ్యాలరీలన్నింటిలో ఇన్చార్జిలను నియమించినట్లు తెలిపారు. సభాస్థలికి వచ్చే ప్రజల నుండి అర్జీలుస్వీకరించుటకు 150 మంది స్పందన వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు, దీనితోపాటు సభాస్థలి ప్రవేశ ద్వారం వద్దప్రత్యేకంగా స్పందన కౌంటర్ ఏర్పాటు చేశామని, ప్రతి గ్యాలరీలో స్పందన వాలంటీర్లను ఏర్పాటు చేయాలని,జడ్పి సిఇఓ స్పందన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు.ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం ఈ సమావేశంలో పాల్గొనిమాట్లాడుతూ గ్యాలరీలన్నింటిలో తాగునీరు, స్నాక్స్ పంపిణీ సమస్య లేకుండా అందరికి అందేలా చూడాలన్నారు.

## ఏపీ జెన్కో ప్రైవేటీకరణ టెండర్లు రద్దు చేయాలి

**20వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయండి**



నెల్లూరు (ప్రజాపాలన ప్రతినిధి ): ఏపీ జెన్కో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 275 రోజులుగా ఆందోళన జరుగుతున్నా, ప్రజా ఆందోళనను పెడచెవిన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ జెన్కో మేనేజ్మెంట్ ఈనెల 20వ తేదీన బహిరంగ టెండర్లు పిలుస్తున్నదని,ఈ టెండర్లను రద్దు చేయాలని కోరుతూ 20 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ జెన్కో జేఏసీ మరియు పరిరక్షణ కమిటీ పిలుపునిచ్చాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు జేమ్స్ గార్డెన్ లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు మాట్లాడుతూ ఏపీ జెన్కోను ప్రైవేటీకరించే రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని,



టెండర్ల ప్రక్రియను ఆపు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే .అజయ్ కుమార్ మాట్లాడుతూ ఏపీ జెన్కో మూడవ యూనిట్ ప్రారంభానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 27వ తేదీన నెల్లూరుకు వస్తున్నారని, జెన్కోను ప్రైవేటుపరం చేసేందుకు అదానీకి అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ,ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేయకపోకపోతే ముఖ్యమంత్రి పర్యటనలో నిరసన తప్పదని తెలియజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ.వీ. వి .ప్రసాద్ ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి శంకర్ కిషోర్ మాట్లాడుతూ ఏపీ జెన్కో ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే జెన్కో ముట్టడికి సైతం వెనకాడేది లేదని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ఏపీ జెన్కో జేఏసీ నాయకులు నక్క మోహన్ రావు, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ పీలేరు మండలంలో పలు నియామకాలు



అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ ఏ.పీ స్టేట్ పీలేరు మండలం కు పలువురిని స్టేట్ కోఆర్డినేటర్ బలరాం నియమించారు. పీలేరు మండలం జడ్పీటీసీ గా టి వెంకటరమణ , వాయల్పాడు మండలం ఎంపీటీసీ గా పి వెంకట రమణ. పీలేరు చిరు వ్యాపారస్తుల అధ్యక్షులుగా హెచ్ మహేష్, పీలేరు మండల ఆటో యూనియన్ అధ్యక్షులుగా బి గంగయ్య నియమితులైయ్యారు. ఈ సంధర్భంగా పార్స్ ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ బలరాం వీరికి అభినందనలు తెలియచేసారు.

## జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలో సేవా కార్యక్రమాలు



గోకవరం: ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 18 :తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో జ్యోతులనెహ్రూ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాలు ద్వారా జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగాజరుపుకున్నారు ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కాకినాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతిమనిజ్యోతుల లక్ష్మీదేవి పాల్గొన్నారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలియజేశారు..టిడిపి మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నారు.అదే విధంగా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపె భరత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 200 చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.బీసీ సెల్ జిల్లాకార్యనిర్వాహక కార్యదర్శిపైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడపా భరత్ బాబు, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, పిల్లా చంటిబాబు, మింది నరేంద్ర, గల్లా రాంబాబు,చీకట్ల అప్పలకొండ, గున్నూరి లాజరు,రాయవరపు శ్రీనివాస్, ఆచంట రాజు, పిట్టా అరుణ్, గూండా శివ, మండిగ గంగాధర్, సన్యాసిరావు, అడపా బాబులు,మోర్త చిట్టి బాబు, కోలా ఏసుబాబు,ఎద్దు శివ, భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## వాకర్స్ అసోసియేషన్ ఉదారత

**ఇరువురు మహిళలకి కుట్టు మిషన్ల పంపిణీ**



చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సేవా కార్యక్రమా లలో భాగంగా,ఆంధ్రరత్నరోడ్‌లోని బ్రహ్మంగారి చెట్టు వద్ద, వాకింగ్అసోసియేషన్ సభ్యులు దోగుపర్తి వెంకటసురేష్ యిచ్చిన రూ.13,000/- ల రూపాయల ఆర్థిక సహకారంతో, 2 కొత్త కుట్టు మిషన్లను, యిద్దరు పేదమహిళలకు ఉచితంగా 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, యోగాగురువు సందు నాగరాజు ల చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, దోగుపర్తి వెంకట సురేష్, పోలు దాసు రామకృష్ణ, దేగల తిరుపతి రావు, వలివేటి మురళీకృష్ణ, శీరాం రమేష్ బాబు, వంగర పూర్ణచంద్రరావు, యం.యస్, జి.వై. ప్రసాద్, చింతా రమేష్, గొడవర్తి సుధాకర్, చారుగుళ్ళ గురుప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లవరంలో ఘనంగా ఎంపి చింతా అనురాధ జన్మదిన వేడుకలు




అల్లవరం :అక్టోబర్ 18,ప్రజాపాలన ప్రతినిధి.అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఉదయం అల్లవరం మండల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు ఆధ్వర్యంలో అల్లవరం హైస్కూల్ సెంటర్ నందు పుట్టినరోజు కేకు ను కట్ చేసి ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏం.పి అనురాధ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు కొనుకు బాబొజీ , మండల జడ్పిటిసి సభ్యులు కొనుకు గౌతమీ మహేష్, మండల సమైక్య సర్పంచులు అధ్యక్షులు సాధనాల వెంకటరావు, గుడాల సర్పంచ్ మరియు న్యాయవాది దాకరాపు చిరంజీవి రావు, మొగలమూరు గ్రామ సర్పంచ్ రాయుడు విష్ణు త్రిమూర్తులు. ఎంట్రుకోన సర్పంచ్ సత్తిరెడ్డి నాగ శ్రీనివాస రావు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు బొమ్ము ఇజ్రాయేలు, కోడూరుపాడు మాజీ సర్పంచ్ బోంతు కృష్ణమూర్తి, మరియు పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా ఎంపీ చింతా అనురాధ స్వగృహం అయిన మొగులూరు లో కుంచె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు అభిమానులు చే భారీ పుట్టిన రోజు కేక్ ను కట్ చేసి పార్లమెంట్ సభ్యులు అనురాధా కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచిన జిల్లా ఎస్పీ.

మచిలీపట్నం క్రైం : అక్టోబర్ 18 ప్రజాపాలన: గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ 1081 ఎండి కుటుంబరావు విధి నిర్వహణలో భాగంగా రహదారి ప్రమాదానికి గురై అకస్మాత్తుగా మరణించడంతో ఆయన మృతి పట్ల జిల్లా ఎస్పీ పి.జాషువా తీవ్ర విచారం వ్యక్తపరిచి, కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబానికి కృష్ణాజిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంగళవారం విధులకు హాజరయ్యే క్రమంలో మంగళవారం ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుడివాడ కోతి బొమ్మ సెంటర్ నందు వెనుక నుండి ఒక్కసారిగా లారీ ఢీ కొనడంతో, రోడ్డుపై కుప్పకూలిపోయాడు. తీవ్రగాయాలతో రోడ్డుపై పడి ఉన్న హెడ్ కానిస్టేబుల్ ని అక్కడే ఉన్న స్థానికులు దగ్గర్లోని వైద్యశాలకు తరలించారు. ఆస్పత్రిలో వైద్య చికిత్స తీసుకుంటున్న కుటుంబరావు మరణించారు. సకాలంలో వైద్యం అందినప్పటికీ హెడ్ కానిస్టేబుల్ ని కాపాడుకోలేకపోయామని ఆయన మృతి పోలీస్ శాఖకు తీరనిలోటని, ఆయన కుటుంబానికి అండగా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## పల్నాడు జిల్లా సమీక్ష సమావేశం లో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా కేంద్రంలోని నరసరావుపేట పట్టణంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పల్నాడు జిల్లా సమీక్ష సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల పరంగా రొంపిచర్ల మండలంలో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని కోరారు. ఓటీఎస్ ద్వారా పట్టా లాండ్ లో ఉన్న వారికి ఇంకా పట్టాలు రాలేదు అని... నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంతంలో చాలా మంది ఈ సమస్య ఎదుర్కొంటున్నారని అన్నారు. వారందరికీ పట్టాలు ఇవ్వడమో లేక కట్టినా డబ్బును వెన్నకి ఇప్పించడమో చేయాలి అన్నారు. ఎన్ఆర్జీఎస్ పెండింగ్ నిధులు త్వరగా విడుదల చేయాలి అని కోరారు. పమిడిమర్రు స్కూల్ ను నాడు నేడు ద్వారా యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలి అని కోరారు. జల్ జీవన్ మిషన్, వైద్య ఆరోగ్య శాఖ లో నాడు నేడు పనులు గురించి ప్రస్తావించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్న తరుణంలో చేపట్టిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తే తిరిగి ఆయా ప్రాంతాల్లోకి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడానికి అవకాశం ఉంటుందన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో దేవాలయాల్లో ఆభరణాలు తనిఖీ



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి:కొవ్వూరు మండలం కుమారదేవం లోఈరోజు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యములోదేవాలయాల్లో ఆభరణాలు తనిల్లో భాగంగా శ్రీ అనంత భోగేశ్వరస్వామి,వేంకటేశ్వర స్వామి,వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో ఆభరణాలు తనిఖీ చేసి,రిజిస్టర్ నందు నమోదు చేశారు, ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారిణి శ్రీమతి ఏ. వి దుర్గా భవాని,అప్రయిజర్ శ్రీనివాస్, కార్యనిర్వాహణ అధికారి మీసాల నాగరాజు, గుమస్తాలు,సారధి,శ్రీనివాస్,వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మద్దిపాటి ఉమా శ్రీదేవి, అనంత భోగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు వెలవలపల్లి నరసింహమూర్తి,పెద్దింటి నరసింహము, వెలవలపల్లి ప్రకాశం మరియూ భక్తులు పాల్గొన్నారు.

## సీఎం క్యాంప్ కార్యాలయంలో వైయస్ జగన్‌ను కలిసిన శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్‌లు



గుంటూరు:విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేస్తూ ఆధునికమైన, ప్రభావవంతమైన పోలీస్ వ్యవస్థను నిర్మించాల్సిన అతి పెద్ద బాధ్యత మీపై ఉందంటూ మార్గనిర్దేశం చేసి ఆల్ ద వెరీ బెస్ట్ చెప్పిన సీఎం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన యువ ఐపీఎస్‌లు ధీరజ్ కునుబిల్లి, జగదీష్ అడహళ్ళి, సునీల్ షెరాన్, రాహుల్ మీనా.

## అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసమే కార్మిక సంఘం: బండారు. బ్రహ్మయ్య..



గుంటూరు: మంగళవారం పేరేచర్ల సెంటర్ ,హాలులో ఏర్పాటు చేసిన అసంఘటిత రంగ కార్మికుల జిల్లాసమావేశం జరిగినది..ఈ సమావేశంలో బ్రహ్మయ్య మాట్లాడుతూ వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై,,ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమం కొరకు సంఘం పనిచేస్తుందని తెలియచేసారు..ఈ సమావేశం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు,, జిల్లా,మండల,గ్రామాల నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయా కమిటీల అధ్యక్ష కార్యదర్శు లను నియమించడం జరిగినది..

## పవన్ కళ్యాణ్ అసలు సిసలైన రూపాన్ని ఆంధ్ర ప్రజలు చూశారు: మంత్రి అంబటి రాంబాబు



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్ అసలు సిసలైన రూపాన్ని చూశారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని ఏవన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అధికారుల సమావేశంలో పాల్గొని అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన ప్యాకేజీ తోనే పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ అని నూటికి నూరుసార్లు చెబుతామని అన్నారు. పవన్ కళ్యాణ్ అని అన్నారు. చెప్పు చూపిస్తూ మాట్లాడే విధానం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాపు ఎమ్మెల్యేలపై దాడులు చేయమంటాం సరైన పద్ధతి కాదని అన్నారు . ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాపు నాయకుడైన ముద్రగడ పద్మనాభం పై వారి కుమారుడు పై వారి భార్యపై దాడులు చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నాడు అప్పుడు కాపులు, కాపు నాయకులు గుర్తుకు రాలేదని ఘాటుగా విమర్శించారు. జనసేన సైనికులకు విజ్ఞప్తి చేస్తున్నాను కుక్క తోక పట్టుకొని మీరు వెళ్తున్నారని పవన్ కళ్యాణ్ మిమల్ని కూడా ముంచేస్తారని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికలలో చెప్పుతో కొట్టి పవన్ కళ్యాణ్ కి బుద్ధి చెబుతారని అన్నారు . ఈసారి వచ్చే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ కు చెప్పు గుర్తు వస్తుందని ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు మృతి



కారంపూడి మండలం లోని చిన్నగార్లపాడు గ్రామంలో అప్పుల బాధతో కౌలు రైతు వేంపాటి శ్రీనివాసరెడ్డి (35) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు చినగార్లపాడు గ్రామ శివారు చెట్టినాడు సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్లే డొంకదారిలో శ్రీనివాసరెడ్డి నవక్రాన్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు శుక్ర లేదా శనివారం ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తెలుస్తుంది వర్షాలు పడుతుండడంతో రైతులు పొలాల వైపు వెళ్లకపోవడంతో ఘటనను గుర్తించలేదు సోమవారం పొలాలకు వెళ్లిన రైతులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు వెంటనే కారంపూడి ఎస్సై రామాంజనేయులు సోమవారం సాయంత్రం ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు ఇది ఇలా ఉంటే శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం చిన్నగార్లపాడు ఇక్కడ వ్యవసాయంలో అప్పులు కావడంతో ఉన్న పొలం అమ్మి అప్పులు తీర్చాడు ఆ తర్వాత పదేళ్ల క్రితం చిన్నగార్లపాడు గ్రామం నుంచి వారి అమ్మమ్మగారి ఊరు తాడికొండ మండలం పోనేకల్లుకు వల్ల వెళ్ళాడు అక్కడ పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు అక్కడ కూడా ఆరు లక్షల దాకా అప్పులు అయ్యాడని అక్కడ అప్పుల బాధ తట్టుకోలేక శుక్రవారం ఊరికి వెళ్తానని ఇంట్లో చెప్పి చినగార్లపాడు డొంక దగ్గరకు వచ్చి ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది మృతుడు శ్రీనివాస్ రెడ్డికి భార్యా ఇద్దరు పిల్లలు ఉన్నారు అమ్మాయి ఎనిమిదవ తరగతి అబ్బాయి ఆరో తరగతి చదువుతున్నారు ఈ ఘటనతో చిన్నగార్లపాడు గ్రామం లో విషాదం అలుముకుంది ఈ విషయంపై ఎస్ఐ రామాంజనేయులు కేసు నమోదు చేసి సోమవారం రాత్రి మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాలకు తరలించారు.

## రాష్టంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: ఎమ్మార్పీఎస్ టౌన్ ఇంచార్జ్ నగేష్ మాదిగ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి.) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు నష్ట పరిహారం ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ %ఁ%మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున డిమాండ్ చేస్తున్నాము నరసరావుపేట ఎంఆర్పిఎస్ టౌన్ ఇంచార్జ్ గుండాల నగేష్ మాదిగ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ నరసరావుపేట టౌన్ ఇంచార్జ్ గుండాల నగేష్ మాదిగ మాట్లాడుతూ గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అన్నీ నియోజకవర్గల లో వేలది ఎకరాలు పత్తి మిరప పంట నీట మునిగి ఉరకెత్తడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ముఖ్యంగా కౌలు రైతులు ఎక్కువుగా నష్టపోయారు వారు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు ప్రభుత్వం సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల ఈ క్రాప్ లో నమోదు కాలేకపోతున్నారని ప్రభుత్వం తీరుతో సన్నా,చిన్నకారు రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గత సంవత్సరం తామర పురుగు, నల్లి వల్ల నష్టపోయిన మిర్చి రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం అందలేదని నేడు కిలో పత్తి కూడా తీయకుండానే పత్తి పంట నీట మునిగిపోయిందని కానీ ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు కనీసం ప్రభుత్వం వ్యవసాయ అధికారులను గాని వారి యంత్రాంగాన్ని ప్రతి గ్రామాల్లోకి పంపించి పంట నష్టం వేసి తక్షణసాయంగా ఇన్పుట్ సబ్సిడీ కింద ఎకరాకి 20000 వేల రూపాయలు ఇవ్వాలని(ఎమ్మెస్ ఎఫ్) మహాజన సోషలిస్టు పార్టీ %ఁ%(ఎమ్మార్పీఎస్) తరుపున డిమాండ్ చేస్తున్నామ ని అన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఆంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాల్వ రవి



పల్నాడు జిల్లా . నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజా పాలన (ప్రతినిధి)సెప్టెంబర్ 30వ తారీకున జరిగినటువంటి అంబేద్కర్ గారి బొమ్మని ఇండియన్ కరెన్సీ మీద ముద్రించాలని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి తలపెట్టిన ఆమరణ నిరహార దీక్ష కు సంగిబావం తెలిపిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తమ దీక్షకు మద్దతు తెలియజేసి అదేవిధంగా 3వ రోజు కాల్వ రవి కొనసాగించిన ఆమరణ నిరహార దీక్ష శిబిరంకు 2వ సారి విచ్చేసి అంబేద్కర్ బొమ్మని ఇండియన్ కరెన్సీ మీద ముద్రించే అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అదేవిధంగా అసెంబ్లీలో పెట్టే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు కాల్వ రవి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి శ్యాలువ కప్పి పూల మాలలు వేసి ధన్యవాదాలు తెలియజేశారు ....ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరు విజయకుమార్, జంగాల నవబాబు, మైలేరి మార్క్, మంద మార్కు,తలారి నాని, పాత్రల చిన్ని, వర్ల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు -సచివాలయ సిబ్బంది- అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి: మండ లపరిధిలోని అడవి రావులపాడు గ్రామంలో గ్రామ సచివాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామ పంచాయతీ అధికారులు మరి యు వాలంటీర్లు -సచివాలయ సిబ్బందితో శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుగడ పగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంపై సమీక్ష ని ర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశా ను సారం చేపట్టిన "గడపగడపకు -మన ప్రభుత్వం" కా ర్యక్రమం అడవిరావులపాడు గ్రామ సచివాలయం ప రిధిలో పూర్తయిందని ,ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం తరఫున అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని , అదేవిధంగా ఆ సచివా లయ పరిధిలో డ్రైనేజీ సమస్య -రోడ్డు సమస్య - వా టర్ లైన్ సమస్య - మరియు అభివృద్ధికి సంబంధిం చిన సమస్యలపై ప్రభుత్వం నుండి ఒక్కో సచివాల యానికి విడుదల కానున్న రూ.20 లక్షలతో ఏ ఏ అ భివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి - వాటి అంచనా వి లువ తదితర అంశాలపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు , ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలు ఏదైనా సాంకేతిక సమస్య కారణంగా అందటం లేదని గడపగడప కు- మన ప్ర భుత్వం కార్యక్రమంలో నమోదు చేసుకున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు ,అనంతరం గ్రామంలోని జగనన్న కాలనీలో నూతనంగా మంజూరైన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరా వెంకట నర్సమ్మ కొండ , వైస్ ఎంపీపీ ఆకుల రంగా హనుమంతరావు ,మండల కన్వీనర్ శివనాగేశ్వరరావు , మాజీ ఎంపీటీ సీ వేల్పూల నాగరాజు ,సచివాలయ సిబ్బంది -వాలం టీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు

## జగన్ పాలనకు అడుగడుగునా బ్రహ్మారథం :ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 18 ప్రజాపాలనప్రతినిధి:పట్ట ణం లోని 13 వ వార్డులో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను శాసనస భ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ మూడేళ్ల రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి -సంక్షే మ పథకాలు అమలు చేస్తుందని ,అందుకే గడపగడ పలో ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తుందని తెలిపా రు , సాంకేతిక సమస్యలతో అర్హులు ఎవరికైనా పథ కాలు అందకపోతే వెంటనే సచివాలయంలో దరఖా స్తు చేసుకోవాలని సూచించారు , రైతు భరోసా, అమ్మ ఒడి ,వైఎస్ఆర్ చేయూత, ఆసరా ,విద్యార్థులకు వి ద్యా దీవెన, వసతి దీవెన , తదితర పథకాల అమలు చేస్తూ ఏ ముఖ్యమంత్రి కి సాధ్యం కాని విధంగా జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని కొని యాడారు ,రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామా ణికంగా పథకాలు ఇస్తున్నారన్నారు ,ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకురుస్తున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్ మాత్రమే అన్నారు , టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ చేసేవారని వి మర్శించారుఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌ న్సిల్ సభ్యులు ,కో ఆప్షన్స్ సభ్యులు కమిషనర్, ఏఈ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాలతో చరిత్రత్మకమైన పాలన -ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్య పేట అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో 14 వ వార్డ్ 8వ సచివాలయ పరిధిలోని వి లియంపేట నందు పద్మావతి నగర్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభాను పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ప్ర భుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అ డిగి తెలుసుకుని అధికారులు సమక్షంలో వారి సమ స్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు ఈసంద ర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో ఎన్నడు లేని విధంగా వివిధ సంక్షేమ పథకాల ను అందిస్తూ ప్రజల ఆదర అభిమానులను పొందు తున్న జగన్మోహన్ రెడ్డి పాలన చరిత్రత్మకం అని అ న్నారు,సంక్షేమ పథకాలు అందించే విషయంలో అర్హ తే ఆధారంగా తీసుకొని ఎటువంటి తారతమ్యం లే కుండా సంక్షేమ పథకాలను అందిస్తు పారదర్శకమైన పాలనను తీసుకువచ్చారని అన్నారు,గతచంద్రబాబు పాలనలో అనేకమైన హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారని,కానీ నేడు జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్ర తి ఇంటికి కనీసం లక్ష నుంచి పది లక్షల రూపాయల పై లబ్ధి పొందుతున్నారని,కుల,మత,ప్రాంత,పార్టీ బే ధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరు గుతుందని తెలిపారు,అదేవిధంగా పద్మావతి నగర్ నందు పైపులైను మరమ్మత్తులు జరుగుతున్నప్పుడు నీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నా దృష్టికి తీసుకురావడంతో స్థానికుల కోరిక మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి వీధి బోరింగ్ ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమం లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ (బాజీ),,వివిధ గ్రామాల నాయకులు,మున్సిపల్ అధి కారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరు లు పాల్గొన్నారు.


Our Voice | అంబేడ్కర్ TV | Our Right
(మాస్టర్ కీ టీవీ)
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
https://youtube.com/c/MasterkeyTvNews | ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటీ, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబేడ్కర్ టీవీ ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే , అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు, IRS-vrs, Chairman | డా. గూడూరు సీతా మహాలక్ష్మి, AP State Incharge (PARS) | డా. జె.బి.రాజు, IIS-vrs, Managing Director

-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
హైదరాబాద్: CH.విజయ్ - 7660027682
వైజాగ్: అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1: నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబేడ్కర్-9652364840
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 19, అక్టోబరు 2022

## నేడు నడుస్తున్న నేత రేపు దేశాన్ని నడిపిస్తాడు

'నేనెప్పుడూ నా సిద్ధాంతాలపై గట్టిగా నిలబడతాను. నా దృఢవైఖరి బిజెపి, ఆరెస్సెస్‌లను కలవరపరుస్తున్నది. కనుకనే వాళ్ళు వేల కోట్లు ఖర్చు చేస్తూ నాపై నిరంతరం అసత్య ప్రచారాలు చేస్తున్నారు. నాపైన వారి మిషన్ వర్క్ ఇంకా కొనసాగుతూనే వుంది. కానీ, నేను ఏమిటో, నేను దేని కొరకు నిలబడుతున్నానో ఈ దేశ ప్రజలకు తెలుసు' భారత్ జోడో యాత్ర సందర్భంగా కర్ణాటక పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్న మాటలవి. రాహుల్ వ్యక్తిత్వాన్ని, నాయకత్వ పటిమను కించపరుస్తూ బిజెపి, ఆరెస్సెస్‌లు అసత్య ప్రచారం చేయడం మొదలుపెట్టి ఒక దశాబ్దం పైనే అయ్యింది. ప్రధాన స్రవంతి జాతీయ, ప్రాంతీయ మీడియాలతో పాటు సోషల్ మీడియా వేదికలు ఆలంబన చేసుకుని నిరాటంకంగా వేలకొద్దీ అబద్ధాలను వండివార్చారు. 'పప్పు' అంటూ వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. తనపై అసత్య ప్రచారంలో పాల్గొంటున్న ఉద్యోగుల జీతభత్యాలకు, మీడియా హౌస్‌లకు ఇచ్చే ఆర్థిక ప్యాకేజీలు, కానుకల కోసం కొన్ని వేలకోట్ల రూపాయలు వినియోగిస్తున్నారనే అభియోగం రాహుల్ మాటల్లో అంతరార్థంగా ఉంది. ఎందుకు రాహుల్‌గాంధీపైనే బిజెపి, ఆరెస్సెస్‌లు తమ విష ప్రచారాన్ని కేంద్రీకరించాయి? నిజంగానే రాహుల్ అసమర్థ నాయకుడైతే, తగిన విషయ పరిజ్ఞానం అతనికి లేకపోతే ఎందుకు అతనిపై దేశప్రజల్లో వ్యతిరేక భావన కలిగించే విధంగా ఒక పథకం ప్రకారం ప్రయత్నించారు? కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందునే సహజ విమర్శలుగా భావించడానికి వీలులేని అంశమిది. దీని వెనక వేలకోట్ల ఖర్చు వుంది కనుక మరింత లోతుగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

2014లో పూర్తి మెజార్టీతో కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన బిజెపి, తెరవెనక వ్యూహకర్త అయిన ఆరెస్సెస్‌లు కాంగ్రెస్‌ను సమూలంగా నిర్మూలించడానికి సంకల్పించాయి. ఎందుకు? కేంద్రంలో బిజెపి ఒక్కటే బలమైన జాతీయ పార్టీగా యథేచ్ఛగా కొనసాగాలనేది వాటి అభిమతం. 'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతోపాటు అందుకు తగిన కార్యాచరణను మొదలుపెట్టాయి. రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్‌ను, ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచేందుకై మోదీ, షాల వ్యూహాలలో భాగంగా బుల్‌డోజర్ పద్ధతి అమలవుతోంది. తమ రాజకీయ దురాక్రమణ, పెత్తందారీ పాలనకు సమీప భవిష్యత్‌లో ఎదురులేకుండా ఉండేందుకై కాంగ్రెస్ చరిత్రపైన, భావి కాంగ్రెస్ నేతగా నిలిచే అవకాశం ఉన్న రాహుల్ పైన సంఘ్ పరివార్ సంస్థలు ఒక పథకం ప్రకారం అసత్య ప్రచారం చేస్తున్నాయి. దీనివెనక ఒక త్రిముఖ వ్యూహం దాగివుంది. ఒకటి– కాంగ్రెస్‌ను అన్ని విధాల బలహీన పరచి శాశ్వతంగా రూపుమాపడంబీ రెండు– కాంగ్రెస్ సంస్థ భావజాలాన్ని ప్రజల్లో తుడిచిపెట్టడంతోపాటు దాన్ని భుజాన వేసుకునే భావి నాయకత్వాన్ని ముఖ్యంగా రాహుల్ విశ్వసనీయతను దెబ్బతీసేందుకై గోబెల్స్ ప్రచారంతో ప్రజాబాహుళ్యపు మెదళ్ళకు కంచె వేయడంబీ మూడు– అధికార ప్రాభవంతో సమకూర్చుకుంటున్న అపార ఆర్థిక వనరులను విస్తారంగా వినియోగించి తమ రహస్య రాజకీయ కార్యాచరణలను మెజారిటీ మూకస్వామ్యంగా మలిచి ప్రజాస్వామ్యం ముసుగులో క్రమంగా నియంతృత్వాన్ని పాదుకొల్పడం. మరి 75 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో ఆరెస్సెస్, బిజెపిల విద్వేష, విభజిత, జాత్యాహంకార భావజాలం రోజురోజుకూ పెరిగి నేడు దేశాన్ని పాలించే స్థాయికి రావడంలో కాంగ్రెస్ వైఫల్యం లేదా? అనే ప్రశ్న ప్రగతిశీల హిందూ సమాజ మేధో సమూహం నుంచీ, దళితులు, బలహీనవర్గాలు, మైనార్టీలు, సోషలిస్టు, కమ్యూనిస్టు శిబిరాలనుంచీ వస్తూనే ఉంది. ఆధునిక భారత రాజ్యాంగ లక్ష్యాలను దేశ ప్రజానీకంలో నిత్యజ్యోతిలా చైతన్యవంతంగా నిలపడంపై కాంగ్రెస్ దృష్టి పెట్టలేకపోవడంతోపాటు, మతతత్వ శక్తులను నిలువరించడంలో ఉదాసీనంగా వ్యవహరించిందనే విమర్శకు కొంత ఆస్కారం లేకపోలేదు. ఈ వైఫల్యంలో కాంగ్రెస్ మాత్రమే కాదు దాన్ని విమర్శించే ప్రగతిశీల శక్తులూ ఎంతో కొంత బాధ్యత తీసుకోక తప్పదు. రాజ్యాంగ లక్ష్యాల పట్ల గౌరవం కలిగిన కొన్ని ప్రగతిశీల ప్రజాస్వామిక రాజకీయ పక్షాలు సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను బలహీనపర్చే వ్యూహం ఒక్కటి మాత్రమే కలిగివుండి తమకితాము బలంపెంచుకోలేక పోవడం వలనే బిజెపి బలపడిన వాస్తవాన్ని గుర్తించాలి. ఇప్పుడు బిజెపి కేవలం కాంగ్రెస్‌ను మాత్రవే బలహీనపర్చలేదు. అన్ని రాజకీయ పక్షాలను నిర్వీర్యం చేసే పనికి పూనుకుంటున్నది. ఇది ఫాసిస్టు రాజకీయాల సహజ స్వభావం. కొన్ని దశాబ్దాలుగా జరిగిన అనేక పరిణామాల ఫలితమిది. అయితే, సంఘ్ పరివార్ శక్తులను నిలువరించడంలో వైఫల్యాల గురించి పరస్పరం విమర్శలు చేసుకుంటూ బిజెపి, ఆరెస్సెస్‌ల భావజాలంతో దేశం మధ్యయుగాల్లోకి పూర్తిగా వెళ్ళిపోనివ్వడమా? లేక దేశాన్ని ఆవహించిన వినాశకర విద్వేష భావజాల భూతాన్ని వదిలించి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య, లౌకిక విధానాలను, పరిరక్షించుకునేందుకు సమిష్టిగా బలమైన కార్యాచరణకు పూనుకోవడమా? ఇది, సమతా సమాజ నిర్మాణాన్ని ఆదర్శంగా కోరుకునే వారి ముందు నేటి చరిత్ర పెడుతున్న పెద్ద ప్రశ్న. బాధ్యత కూడా. బిజెపి, ఆరెస్సెస్‌ల సిద్ధాంతాలకు ఎదురొడ్డి పోరాడే రాజకీయ శక్తులు, ప్రజాస్వామిక శక్తులు, మేధావులు, సంఘటితం కావడంతోపాటు ముఖ్యంగా మోదీ విధానాల ఫలితంగా బలహీనమైన చిన్న వ్యాపారులు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, యువత, దళితులు, మహిళలు, మైనార్టీలు, ప్రజలు ఇలా అందరూ చేయిచేయీ కలపాల్సిన చారిత్రిక సమయమిది. ఇలాంటి సంక్షోభ కాలంలో బిజెపి, ఆరెస్సెస్‌లకు ప్రత్యామ్నాయంగా ఎదురు నిలవగలిగిన బలమైన ప్రధాన శక్తి ఏది? సుదీర్ఘకాలం అధికారంతో అంటకాగిన, అనేక అవలక్షణాలను అలవర్చుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో బిజెపికి ప్రత్యామ్నాయ సిద్ధాంత రాజకీయ పోరాటాలు చేసే ఆశయం, దక్షత మిగిలి వున్నాయా? అన్నిటికీ మించి రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న మోదీ సర్కార్ విధానాలకు ఎవరైనా ఎదురు నిలవగలరా? అనే భయోత్పాత భావనలు దేశంలో చాలా మందికి వున్నాయి. కాంగ్రెస్‌పై ఇప్పటి వరకూ సానుకూలత లేనివాళ్ళూ కూడా బిజెపిని అడ్డుకునేందుకు ఆ పార్టీ బలంగా పోరాడలేకపోతుందనే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి చారిత్రక సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక స్పష్టమైన అవగాహన కలిగిన నాయకత్వం రాహుల్ రూపంలో పిడికిలెత్తి భారత్ జోడో యాత్రగా రోడ్డుమీదకు నడుచుకుంటూ వస్తుందని దేశంలోని చాలామంది ఊహించలేదు. నెలరోజులు పైబడిన జోడో యాత్రలో రాహుల్ ఉపన్యాసాలు, పాత్రికేయుల ప్రశ్నలకు ఆయన చెబుతున్న సమాధానాలు వింటున్న వారికీ నేటి దేశ, సమాజ పరిస్థితులపై ఆ యువ నేత అవగాహనలోని శక్తి సామర్థ్యాలు తెలుస్తున్నాయి. ఆయనలో ఈ కాలానికి కావాల్సిన రాజనీతిజ్ఞుడు కనిపిస్తున్నాడని కితాబు వస్తోంది. బిజెపి, ఆరెస్సెస్‌లు ఇంతకాలం రాహుల్‌పై ఎక్కుపెట్టిన అసత్య ప్రచార అస్త్రాలు అన్నీ దూదిపింజల్లా గాలిలో ఎగిరిపోతున్నాయి. సోషల్ మీడియా వేదిక ద్వారా రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల ఆమోదం వ్యక్తమవుతోంది. మొత్తంగా దేశానికి గాంధీజీ, నెహ్రూ, అంబేడ్కర్ లాంటి ఎందరో మహనీయుల సమ్మిళిత ఆలోచనల స్ఫూర్తి నిండిన నాయకత్వాన్ని రాహుల్ రూపంలో కాలం మనకు అందిస్తున్నట్లుగా కనిపిస్తున్నది.

# విముక్తి ప్రధాత డా॥ బి.ఆర్. అంబేద్కర్



విముక్తి అనే పదాన్ని అనేక సందర్భాలలో మనం వినియోగిస్తుంటాము. చాలా విస్తృతమైన అర్థం వచ్చే పదం. ఇది మానవాళికి బాగా వర్తిస్తుంది. ఫ్రెంచ్ తత్వవేత్త రూసో సెలవిచ్చినట్లు "మనిషి సంఘజీవి" సంఘజీవితం ప్రారంభ దినాలలో లేని స్వార్థం మనిషికి అవిభాజ్యమైనది. అందుకే మనిషి స్వార్థ జీవిగా కూడా చెప్పవచ్చు. ప్రైవేట్ ఆస్తి మానవ సంబందాలలో ఎంత మార్పు తీసుకొచ్చిందో అలాగే సౌకర్యాల పరంపరలో స్వార్థం సామాన్యమైనది. సొంత, భవిష్యత్, శాశ్వితం అనే ఈ ఆలోచనతో స్వార్ధ చింతన మానవ జీవితంలో బలమైన పాత్ర వహిస్తుంది. మహాకవి శ్రీశ్రీ అన్నట్లు "ఏదేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వము" అన్నది సత్యం. కాబట్టి మనిషి స్వేచ్ఛగా జన్మించి సంకెళ్ళతో జీవిస్తున్నాడు అనేది వాస్తవం. కాబట్టి ప్రతి మనిషి శారీరకంగా, మానసికంగా, సాంస్కృతికంగా అనేక బందాలలో బంధీ కాబడి జీవిస్తున్నాడు. మార్క్సిజం కూడ సమస్త బంధాలనుండి మనిషి స్వేచ్ఛా వాయువులో పీల్చుకోవటమే ప్రధానంగా చెబుతుంది. ఈ నేపద్యంలో వీటన్నిటి నుండి విముక్తి పొందటానికి చేసే ప్రయత్నం చాలా సుదీర్ఘమైనది, విస్కృతమైనది. మతం, సిద్ధాంతం, వీటన్నిటి అంతిమ లక్ష్యం మానవజాతి విముక్తిగా బావిస్తారు. రుసో చెప్పినట్లు స్వేచ్ఛగా జన్మించిన మనిషికి ఏర్పాటు చేయబడిన సంకెళ్లను చేదించటానికి విముక్తి మార్గాలు అవసరమైనవి.

డా॥ అంబేద్కర్ భారతదేశంలో 'కులం' అనే సంకెళ్లతో పీడించబడుచున్న కోట్లాది మంది ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నంతా హెచ్చించాడు. అందుకే ఆ ఉద్యమంలో అవసరమైన అన్ని మూలకాలను కలిగి వాటిని ప్రజలలో పెంపొందింపచేసి సమిష్టిగా ఈ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కోసం కృషి చేశాడు. కొంత వరకు సఫలీకృతుడైనాడు.

కులం – పర్యావసానం : కులం ద్వార భారతదేశంలో మనుషులు విభజింపబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా శ్రమ విభజన జరిగి పారిశ్రామిక విప్లవం దాని ద్వార ఉత్పత్తి సామర్ధ్యం పెరిగితే భారతదేశంలో కుల వ్యవస్థ ద్వార శ్రామికుల విభజన జరిగింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ నినాదించిన మార్క్సిజం ఇక్కడ కుల వివక్షతలో శ్రామికులను ఏకం చేయలేకపోయింది. అందుకే భారతదేశంలో మార్క్సిజం వర్గ రహిత సమాజాన్ని నిర్మించటానికి ముందుగా కుల రహిత సమాజాన్ని చేయడం పెద్ద అవరోధంగా ఏర్పడింది. బాబాసాహెబ్ ఈ కుల సమస్యను మూల సమస్యగా గుర్తిస్తె, మార్క్సిస్టులు దీనిని ఉపరిత సమస్యగా భావించారు. అందుకే మార్క్సిజాన్ని భారతదేశ భౌగోళిక సాంస్కృతిక జీవన పరిస్థితులకు తగిన విధంగా మలచలేకపోయారు.

కులం ద్వారా మానవ వనరుల వినాశనం : సైన్స్, పరిస్థితుల ప్రభావం ద్వార, పరిసరాల ప్రభావంతొ మనిషి గొప్పవాడవుతాడు కాని కులం పుట్టుక ద్వారా కొంత మంది గొప్పవారవుతారని అతని కులం ద్వారా ఆయనలో గొప్ప లక్షణాలుంటాయని చెబుతుంది. వాస్తవానికి నరవర్గ సిద్ధాంతం కాని మానవజీవ పరిణామ సిద్ధాంతం గాని జన్మతహ ఇది వస్తుంది. అది రాదనేది అశాస్త్రియమైనది. మతం ఇటువంటి విభజన ద్వార మానవ వనరులను నిర్వర్యం చేస్తుందని ఈ కులం అనేది కేవలం స్వార్థ పరుల సృష్టియని వేదాలను శోధించి నిరూపించాడు డా॥ బి.ఆర్. అంబేద్కర్. సనాతనులు ప్రజలను మానసికంగా బలహీనులను చేసి వీరు చెప్పిందే వేదంగా ప్రజల మీద రుద్ది మనుషులను కులాలుగా విభజించి తక్కువ కులం, ఎక్కువ కులంగా చేశారు. ఈ వైనాన్ని సవాలు చేస్తూ అది తప్పు అని నిరూపించటానికి సంస్కృతం చదవి వాటితో సవాలు చేసి వారు చెప్పింది అభూత కల్పన అని చాటిచెప్పినవాడు అంబేద్కర్. భారతదేశంలో మానవ వనరులను "న్యూనతభావాన్ని" కులం ద్వారా లేని దురహంకారాన్ని "అధిపత్యభావాన్ని" అగ్రకులాలుగా ముద్రించి ఈ విధంగా మానవ వనరులను ద్వంసం చేసింది. కుల విభజన అందుకే ఈ కులాన్ని నిర్మూలిస్తేనేగాని ఈ విస్తారమైన మానవ వనరులు వృద్ధి చేయక, వినాశనం చేసిన ఈ కుల వ్యవస్థ దానికి మూలమైన హిందూమతం మీద అనునిత్యం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్.

విముక్తి బాట : 1. మతంపై తిరుగుబాటు నేపద్యంలో భారతదేశంలో పుట్టి ప్రపంచానికి వెలుగు చూపించిన బౌద్ధమతం కంటె గొప్పదేది లేదని 'ఆత్మలేదని, సంఘం ఉందని' మనిషి సమతా, మమత పెంచుకొని సామాజిక బాధ్యతను తమ సిద్ధాంతంగా స్వీకరించిన బౌద్ధం గొప్పతనాన్ని గమనించి బౌద్ధమతాన్ని స్వీకరించి బుద్ధుని మార్గం సదా ఆచరణీయమైనది.

రాజ్యాంగ రచన : రాజ్యాంగంలో బలహీనులకు హక్కులు కల్పించి, హక్కులలో రాజకీయ స్వాతంత్ర్యం అందరికి సమానంగా యివ్వటం ఒకే ప్రజ – ఒకే హక్కుగా సమానత్వాన్ని పెంపొందింప చేశారు.

విద్య : సామాజిక మార్పుకు విద్య ద్వారే సాద్యమని బాట అనేక విద్యాసంస్థలు స్థాపించి చదువుకునేందుకు సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యతను ప్రభుత్వాలకు సూచించినాడు.

పోరాటం : బోధించు – సమీకరించు – పోరాడు అంటూ ప్రజలకు రాజకీయ చైతన్యం కోసం రిపబ్లికన్ పార్టీ స్థాపించి పత్రికా రచనల ద్వార, గ్రంధాలు రచించటం ద్వార ప్రజలను సమీకరించి పోరాటం ద్వారా మాత్రమే హక్కులు సాధించాలని ఉద్దేశించిన హక్కుల నాయకుడు డా॥ బి.ఆర్. అంబేద్కర్, యజ్ఞయాగాలకు బలిచ్చేది మేకలను మాత్రమేనని, సింహాలుగా జీవించాలని సాధు జంతువులుగా జీవించి బలికావోద్దని తన ప్రజలను హెచ్చరించాడు.

భారతదేశానికి కుల నిర్మూలన ద్వారా విముక్తి లభిస్తుంది. కులాన్ని నిర్మూలించలేనంతకాలం భారతదేశం గొప్పదేశంగా మనం మనలేదని ప్రభోదించిన మహనీయుడు. విస్తారమైన విజ్ఞానాన్ని తమ అణగారిన జాతుల విముక్తి కోసం హెచ్చించి యు.యన్.ఒ. ద్వార ఆయన జన్మదినాన్ని "విజ్ఞానం పుట్టినరోజు"గా చిరస్మరణీయమైన చోటు సాధించిన అంబేద్కర్ విముక్తి ప్రధాతగా మనం కీర్తించదగిన మహనీయుడు.



డా॥ కనవర్తి అబ్రహాంలింకన్
కన్వీనర్, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్
సెల్ : 8309695511

# నిలదీయక తప్పని జలశక్తి వైఖరి

భారతదేశపు జనాభా ప్రపంచ జనాభాలో 16 శాతం ఉంటే సుమారు 4 శాతం నీరు అందుబాటులో ఉంది. కానీ ప్రతి ఏటా వందల మిలియన్ల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి పోతోంది. మన దేశం తన అవసరాలను కేవలం 4 శాతం నీటితో మాత్రమే తీర్చుకోవాల్సి వస్తుంది. ఈ తేడాను తీర్చాలనే సదుద్దేశంతోనే మొట్టమొదలు 1919లో అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ చీఫ్ ఇంజనీరైన సర్ ఆర్థర్ కాటన్ నదుల అనుసంధానం అన్న ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఈ ప్రతిపాదన వలన కరువు, వరద సమస్యలను పరిష్కరించవచ్చు. ఎందుకంటే అవసరమైన సమయంలో వరదను కలిగించే నది నీటిని కొరత ఉన్న ప్రాంతానికి తరలించవచ్చు. వ్యవసాయ అభివృద్ధి, తాగునీటి సమస్య, రవాణా ఖర్చులు, పర్యాటకాభివృద్ధి, నిరుద్యోగ సమస్యలు తీరుతాయి. కానీ, నదులను మొదటి నుంచీ మన జీవితంలో అంతర్భాగంగా పరిగణిస్తున్నాం. పెద్ద డ్యాములు, రిజర్వాయర్లు, నిర్వాసితాలు, అడవులు– మానవ జోక్యం వలన విధ్వంసకరమయ్యే అవకాశం ఉన్నది. కరువు, వరద సమస్యలను తీర్చాలనే సదుద్దేశంతోనే 1982లో 'నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఎన్‌డబ్ల్యూడీఏ)ని అప్పటి కేంద్ర ప్రభుత్వం జలవనరుల శాఖ కింద సమగ్ర జాతీయ దృక్పథ ప్రణాళికతో స్థాపించింది. భారతదేశం వంటి బహుళ పార్టీ ఫెడరల్ పాలసీలలో సమాఖ్య సహకారం పెంపొందించుకోవడానికి ముఖ్యమైన నీటి రాజకీయాలు, డెమొక్రాటిక్ రాజకీయాల కలయిక ఎంతైనా అవసరమని భావించే తెలంగాణ రాష్ట్రం విశాల దృక్పథంతో నదుల అనుసంధాన ప్రతిపాదనకు మద్దతు నిచ్చింది. అలాగే దాదాపు 80 లక్షల ఎకరాల సాగుకు, రాష్ట్రానికి గోదావరి బేసిన్‌లో ఉన్న 968 టీఎంసీల నీటి హక్కును వినియోగించుకున్న తర్వాత మాత్రమే మిగులు/ వరద జలాల్లో కొంత భాగాన్ని మళ్ళించాలని పిలుపునిచ్చింది. కానీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాస్తవిక నీటి రాజకీయం, ప్రజాస్వామ్య రాజకీయాల మధ్య అనుబంధాన్ని పెంచకుండా, ఒక అగాధాన్ని సృష్టిస్తుందని తెలియడానికి ఈ గోదావరి %––% కావేరి నదుల అనుసంధాన ప్రక్రియ ఒక బుజువుగా భావించవచ్చు. అసలు హిమాలయ నదుల నుంచి ద్వీపకల్ప నదులకు ప్రాధాన్యతపై మిగులు జలాలను మళ్ళించడానికి నదుల అనుసంధానం ఆలోచన మొదలైంది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దేశంలో నీళ్ళ కరువు ఉండటానికి వీలే లేదని, ప్రకృతి దేవుడు ఇచ్చిన నీటిలో సుమారు సగం మిగులు జలాలు ఉన్నాయని, నీటిని సమర్థతతో వాడితే అసలు ఎలాంటి సమస్య ఉండదని నీతి ఆయోగ్ సమావేశంలోనే స్పష్టం చేశారు. కానీ, ఈ ప్రతిపాదనలను పక్కనపెట్టి గోదావరి – కావేరి లింకును ఇచ్ఛంపల్లి దగ్గర 324 టీఎంసీల మిగులు జలాలు లభ్యమవుతున్నాయి అని చెప్తూ సుమారు 250 టీఎంసీల నీటిని తరలించడం ఎంతవరకు భావ్యం. హిమాలయ ప్రాంతంలో నీరు పుష్కలంగా అందుబాటులో ఉంటుందని యావత్ భారతదేశ ప్రజలందరికీ తెలుసు. అయితే ఎంచుకున్న గోదావరి– కావేరి లింకులు పూర్తిగా ఋతుపవనాలపై ఆధారపడి ఉంటాయి. ఏ మాత్రం వివేకం ఉన్నా హిమాలయ ప్రాంతం, మహానది బేసిన్ నుంచి భర్తీ చేసిన తర్వాతే మిగులు జలాలు (తక్కువ విశ్వసనీయతతో) ఖరారు చేసి ఈ భాగాన్ని చేపట్టాలి. భారతదేశంలో అంతరాష్ట్ర నీటి సహకారం, వివాదాల పరిష్కారం రాజ్యాంగపరమైన, చట్టపరమైన సందిగ్ధత, సంస్థాగత శూన్యత, రాజకీయీకరణతో బాధపడుతోందని చెప్పడానికి పైన పేర్కొనబడిన అనుసంధాన ప్రక్రియ ఒక బుజువు. అసలు గోదావరి నదిలో నీటివాడకంపై బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఉన్నది. ఆ తీర్పును అనుసరించి ఉమ్మడి రాష్ట్రంలో 1,480 టీఎంసీలు అని తేల్చి అందులో తెలంగాణకు 968 టీఎంసీలు అని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2013లో విభజనచట్టం అసెంబ్లీలో చర్చకు వచ్చిన సందర్భంలో శాసనసభ్యులకు అధికారికంగా ప్రాజెక్టులవారి వివరాలతో సహా అందజేశారు. దీని ఆధారంగానే సుమారు 150 టీఎంసీలకుగాను ఆరు ప్రాజెక్టుల డీపీఆర్‌లు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)కు సమర్పించబడినవి. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన విషయమేమంటే, ఇచ్ఛంపల్లి వద్ద 177 టీఎంసీల నికర జలాలు లభ్యమవుతున్నాయని నిర్ణయించినప్పుడు, 150 టీఎంసీల తెలంగాణ ప్రాజెక్టులకు ఆమోదమివ్వడానికి ఎందుకు అభ్యంతరం. అసలు, ఎన్‌డబ్ల్యూడీఏ లెక్కలకు, సీడబ్ల్యూసీ లెక్కలకు తేడాలున్నాయి. అలాగే ఈ లింక్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీటి నిల్వకోసం అత్యంత కీలకమైనది. అసలు నాగార్జునసాగర్ ఇప్పుడున్న అవసరాలను తీర్చడానికే సరిగా సరిపోవడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కృష్ణానది జలాలను రెండు రాష్ట్రాలకు కేటాయింపులను సక్రమంగా ఖరారు చేసే ఆపరేషన్ ప్రోటోకాల్‌ను రూపొందించే ప్రక్రియలో ఉంది. ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా, తాత్కాలిక ప్రాతిపదికన గోదావరి జలాల మళ్ళింపు కోసం ఎన్ఎస్‌పీ వద్ద నీటి సమతుల్యత కోసం అనుకరణ విశ్లేషణ చేయడం ఎలా సాధ్యం. ఎన్‌డబ్ల్యూడీఏ తెలంగాణ ప్రభుత్వంతో వివరంగా పరస్పరం చర్చించుకొని క్రిందిస్థాయిల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవాలనుకోవడం ఎంతవరకు సమంజసం. సీడబ్ల్యూసీ, ఎన్‌డబ్ల్యూడీఏ రెండూ కేంద్ర ప్రభుత్వ జలశక్తి శాఖకు చెందినవే. కావున పై విషయాలను గుర్తించి తదనుగుణంగా గోదావరిపై సమర్పించిన చనాక్ – కురాట, చౌటుపల్లి, హనుమంతరెడ్డి లిఫ్టు స్కీమ్, చిన్న కాళేశ్వరం, గూడెం లిఫ్టు స్కీమ్, మోడి కుంటవాగు, సీతారామ లిఫ్ట్ స్కీమ్, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుల డీపీఆర్‌లను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకపక్షంగా వ్యవహరించి కేంద్రాన్ని నిలదీయాల్సిన అవసరమున్నది. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వకుండా, కృష్ణాజలాల పంపకాలు తేల్చకుండా గోదావరి % కావేరి నదుల అనుసంధాన ప్రక్రియ చేపట్టడం ఎంతవరకు సమంజసం. అసలు తుపాకుల గూడెం వద్ద నిర్మించిన సమ్మక్క ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వకుండా అక్కడ నుంచి తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్టుతో తక్కువ సామర్థ్యంతో నిర్మించిన తుపాకుల గూడెం బ్యారెజ్ నుంచి తరలించాలని ఆలోచించడం విస్మయానికి గురిచేస్తున్నది. తుపాకుల గూడెం ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం దేవాదుల ప్రాజెక్టుకు పూర్తి సామర్థ్యంతో లక్ష్యాన్ని చేరుకోవడానికి అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 38.182 టీఎంసీల నీటిని 170 రోజులు ఎత్తిపోయాలని, దేవాదుల ప్రాజెక్టును తలపెట్టినారు. గోదావరిలో ం 71,000 మీ. ఎత్తుకు ప్రవాహం చేరితే తప్ప పంపును తిప్పడం సాధ్యం కాదు. పంపింగును 170 రోజులకు డిజైన్ చేసినా, 90 నుంచి 120 రోజులకు మించి సాధ్యపడటం లేదు. నీటిని నిల్వచేసి ం71,000మీ. స్థాయిని నిర్వహించకపోతే నీటిని పంపింగు చేయడం కష్టం. ఇప్పటికే చత్తీస్‌గఢ్ రాష్ట్రం తుపాకుల గూడెం బ్యారేజి వలన ముంపు సమస్య ఎదురవుతుందని సీడబ్ల్యూసీ ముందు అభ్యంతరాలు తెలుపడం వలన డీపీఆర్ ఆగిపోయింది. ఒకవేళ తుపాకులగూడెం నుంచే అనుసంధానిస్తే బ్యారేజి సామర్థ్యాన్ని పెంచాల్సి వస్తుంది. అంటే చత్తీస్‌గఢ్ ముంపు ఇంకా ఎక్కువవుతుందన్న మాట. చత్తీస్‌గఢ్ అభ్యంతరాన్ని ఎలా పరిష్కరిస్తారు

## పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేసిన విమల ఫౌండేషన్ చైర్మన్ విమలబాను.డి పో మేనేజర్ ప్రసాద్



జగ్గయ్యపేట అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో బాలుర హై స్కూల్ నందు విమలాభాను ఫౌం డేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా బ స్సు పాసులు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను చదివించుకునే తల్లిదండ్రు లకు ఆర్థిక భారం పడవద్దని ఉద్దేశంతో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బస్ ప్రయాణం చేస్తూ స్కూల్స్ కు వెళ్ళే పేద విద్యార్థులకు ఒక సంవత్సరం పాటు ఉచితంగా బస్ పాసులు పం పిణీ చేయడం జరిగింది అని అన్నారు,250 మంది వి ద్యార్థిని విద్యార్థులకు ఈ బస్సు పాసులు అందివ్వ డం జరిగిందని తెలిపారు,ప్రతి విద్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో ఈ బస్సు పాసులు అందిస్తున్నట్లు తె లిపారు.ఈ కార్యక్రమంలో విశ్వభారతి కాలేజ్ ప్రిన్సి పల్ పద్మ శేఖర్, హచ్. ఎం మాధవి లత, స్కూల్ ఉ పాధ్యాయులు,డిపో మేనేజర్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఇది సినిమా కాదు పవన్ కళ్యాణ్... రాజకీయం :ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి )చంద్రబాబు ఆడే రాజకీయ చదరంగంలో పవన్ కళ్యాణ్ పావుల మారారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. విశాఖ గర్జనను విజయవంతం కాకుండా చేయడానికి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అడ్డం పెట్టుకొని ఆడిన నాటకానికి నిన్నటి దాడి ఘటనలే ఉదాహరణలు అన్నారు. రాజకీయం చేస్తూ సినిమాల్లో లాగా నోటికి వచ్చిన డైలాగులు చెబితే చూస్తూ ఊరుకునే వాళ్ళు ఎవరు లేరన్నారు. నాలుకల చీరుస్తాం.. చెంపలు పగలగొడతామంటే పరిణామాలు మరోలాగా ఉంటాయని హెచ్చరించారు. సినిమాల్లో లాగా ఫైట్లు చేసి డైలాగులు చెప్పి హీరో అయిపోవాలనుకుంటే కుదరదన్నారు. హుందాగా రాజకీయం చేయడం మానేసి రౌడీల మాదిరి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నమ్మి తప్పుల మీద తప్పులు చేస్తున్నారని అన్నారు. ఎన్టీ రామారావు అలాంటి వ్యక్తిని వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ను నట్టేట ముంచుతాడని సూచించారు. రౌడీయిజం చేయడం మానేసి రాజకీయాలు చేస్తే బాగుంటుందన్నారు. చంద్రబాబు మద్దతు లేకుండా ఎన్నికల పోటీ చేసే దమ్ము 2024 లో ఉందా అని ప్రశ్నించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి లబ్ధి పొందుదామనుకుంటే అది తనకే కీడు చేస్తుందన్నారు .

## ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను ప్రారంభిం చిన ఎంఈఓ బాలాజీ నాయక్




నందిగామ అక్టోబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యాసంస్కరణలో భాగంగా వి ద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించే ప్రక్రియలో భాగంగా మూడు నాలుగు మరి యు ఐదు తరగతులకు బోధించే ఉ పాధ్యాయుని ఉ పాధ్యాయులకు ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమం సోమ వారం నుంచి ప్రారంభం అయ్యాయి ఈ శిక్షణా కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ బాలాజీ నాయక్ హాజరైనారు ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు వారి వారి సాయినిబట్టి గ్రూపులు గా విభజించి నాణ్యమైన విద్యను బోధించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని బోధించే ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులకు శిక్షణ అవసరమని ఆ యన అన్నారు ఇక్కడ శిక్షణ పొందిన ఉ పాధ్యాయినీ ఉపాధ్యాయులు తరగతి గదిలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తారని ఆయ న తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కె.సతీష్



నందిగామ అక్టోబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ సీఐగా కె సతీష్ సోమవారం రాత్రి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ అంటే ప్రజలకు ఎల్లప్పుడూ 24 గంట లు సేవా అందించే వ్యవస్థని ఆయన అన్నారు పగల నక రాత్రి అనక ఏ సమయంలోనైనా ప్రజలకు అందు బాటులో ఉండే ఒక మంచి వ్యవస్థ పోలీస్ వ్య వస్థ అన్నారు ఈ వ్యవస్థలో పనిచేయటం ప్రజలకు సేవ చేయడమేనని ఆయన అన్నారు అన్ని వర్గాల ప్ర జ లకు అందుబాటులో ఉండి కావలసినటువంటి సేవని ఈ పట్టణ ప్రజలకు అందిస్తానని ఆయన తెలిపారు ఎలాంటి ఒత్తులకు లొంగనని ఆయన తెలిపారు ఎవ రైనా లా అండ్ ఆర్డర్ కు ఉపేక్షించినట్లయితే ఎవరిని వదలబోమని కూడా ఆయన తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులిస్తామని కేంద్రం హామీ




అమరావతి: ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తామని కేంద్ర ప్రభుత్వం భరోసా.. గోదావరి ప్రవాహం సాధారణ స్థాయికి చేరుకునేలోగా తొలిదశ కింద ఇంకా పునరావాసం కల్పించాల్సిన తొమ్మిది వేల కుటుంబాల నిర్వాసితులకు నిధులను వేగంగా రీయింబర్స్ చేస్తామని తెలిపింది. కోతకు గురైన ప్రాంతంలో దిగువ కాఫర్ డ్యామ్‌ను 30.5 మీటర్ల స్థాయికి పూర్తి చేసి ఈసీఆర్‌ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో నీటిని తోడి డయాఫ్రమ్ వాల్ పటిష్టతను తేల్చడం, అగాధాల పూడ్చివేత పరీక్షలు పూర్తి చేయాలని సూచించింది. వాటి ఆధారంగా డయాఫ్రమ్ వాల్‌పై, అగాధాల పూడ్చివేత విధానంపై సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించిందిఆ మేరకు డయాఫ్రమ్ వాల్‌ను చక్కదిద్ది అగాధాలను పూడ్చి ఈసీఆర్‌ఎఫ్ నిర్మాణ పనులు చేపట్టి ప్రాజెక్టును పూర్తి చేయవచ్చని పేర్కొందిదీనిపై కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు లేఖ రాశారుజల్ శక్తి శాఖ నిధుల ను త్వరితగతిన విడుదల చేసి డిజైన్లను సీడబ్ల్యూసీ ఆమోదిస్తే పోలవరం పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తుందని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు తొలిదశ పూర్తికి రూ. 10,911 కోట్లు అవసరం.. పోలవరం తొలి దశ పనుల పూర్తికి అవసరమైన నిధులపై జలవనరుల శాఖ అధికారులతో చర్చించి, నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యూసీని కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ ఆదేశించారుఈ క్రమంలో సెప్టెంబరు 6న జలవనరుల శాఖ అధికారులతో సీడబ్ల్యూసీ సభ్యుడు కుశ్వీందర్ వోహ్రా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలి దశ పనుల పూర్తికి రూ. 10,911 కోట్లు అవసరమని సీడబ్ల్యూసీకి రాష్ట్ర అధికారులు వివరించారు. ఈ సమావేశంలో వెల్లడైన అంశాల ఆధారంగా జల్ శక్తి శాఖకు సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా పోలవరం తొలి దశ పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు జల్ శక్తి శాఖ సంసిద్ధత వ్యక్తం చేసింది.

**సీఎం జగన్ కృషితో కదలిక**

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రధాని మోదీతో జరిగిన ప్రతి సమావేశంలో నూ 2017–18 ధరల ప్రకారం పోలవరం సవరించిన అంచనా వ్యయం రూ. 55,656.87 కోట్లను ఆమోదించి ఆ మేరకు నిధులివ్వాలని గట్టిగా కోరుతున్నారు. ఈ క్రమంలో జనవరి 3న ప్రధాని మోదీతో ఢిల్లీలో సీఎం జగన్ సమావేశమై విభజన సమస్యలు పరిష్కరించడంతోపాటు పోలవరం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం నియమించే కమిటీతో చర్చించేందుకు కేంద్ర కమిటీని ఏర్పాటు చేయాలని పీఎంవోని ప్రధాని మోదీ ఆదేశించారు. ఈ క్రమంలో జనవరి 24న కమిటీల సమావేశంలో వెల్లడైన అంశాలను ఆగస్టు 22న జరిగిన భేటీలో ప్రధానికి సీఎం జగన్ వివరించారు. విభజన సమస్యలను పరిష్కరించడంతోపాటు పోలవరాన్ని వేగంగా పూర్తి చేయడానికి అడ్‌హక్‌గా రూ.పది వేల కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు పీఎంవో కమిటీ పోలవరానికి అడ్‌హక్‌గా రూ.పది వేల కోట్లను విడుదల చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపాలని కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్‌ను పీఎంవో ఆదేశించింది.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: అంబటి రాంబాబు



పెదకూరపాడు :అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జాయింట్ కలెక్టర్ తో కలిసి మంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. అమరావతి మండలంలోని నరుకుళ్లపాడు, ఎండ్రాయితో పాటు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. రైతులు వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని మంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి, అధికారులకు వివరించారు. మేడ వాగు వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు. వారి ఇబ్బందులను విన్న మంత్రి శ్రీ అంబటి రాంబాబు ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు వారికి తగిన న్యాయం జరిగే విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం: మంత్రి అంబటి రాంబాబు**

రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లాలో ప్రతి చోటా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో ఉన్నారన్నారు. గతేడాది అక్టోబర్ లో 11.77 శాతం అధికంగా వర్షపాతం నమోదైతే.. ఈ ఏడాది 19.72 శాతం అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. అధిక వర్షాలతో పత్తి, మిరపతో పాటు ఉద్యాన పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. త్వరలోనే పంట నష్టాన్ని అంచనా వేసి.. ప్రతి ఒక్క రైతును ఆదుకునే విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తారని చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పారు.

**మేడవాగు సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

పెదకూరపాడు నియోజకవర్గంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పెదకూరపాడు ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు చెప్పారు. ప్రతి మండలంలో వ్యవసాయ శాఖ, హార్టీకల్చర్ డిపార్ట్ మెంట్ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మేడవాగు వల్ల రైతులకు అధిక వర్షం కురిసినప్పుడు పంట నష్టం జరుగుతోందన్నారు. మేడవాగును బాగు చేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. మంత్రి శ్రీ అంబటి రాంబాబు , జాయింట్ కలెక్టర్ గారి ద్వారా మేడవాగు ఇబ్బందులను సీఎం శ్రీ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ తో పాటు కేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. హార్టీ కల్చర్, అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ అధికారులు వీలైనంత త్వరగా పంట నష్టాన్ని అంచనా వేసి.. త్వరితగతిన రైతులను నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఆదేశించినట్టు చెప్పారు. ఎకరానికి 40 నుంచి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టారని.. ఈ వర్షంతో అదంతా నష్టపోయినట్టేనని చెప్పారు. మళ్లీ పంటలు వేసినా చేతికందే పరిస్థితి లేదన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేందుకు తాను కృషి చేస్తానన్నారు. నష్ట తీవ్రతను సీఎం శ్రీ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పార్టీలకు అతీతంగా రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# ప్రజాప్రతినిధులు మంత్రులు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు

**జిల్లా ఇన్చార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): వెనుకబడిన పలనాడు జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అంతేకాకుండా జిల్లా మంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, కన్స్యూమర్ ఎఫైర్స్, మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక నరసరావుపేటలోని ఏ-1 కన్వెన్షన్ హాల్ నందు రెండవ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. 90 డేస్ ప్రోగ్రాం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నాడు- నేడు, జలజీవన్ మిషన్, అమృత్ సరోవర్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల మీద అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి, సుదీర్ఘంగా, అంశాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ తొలి విడతలో ఏర్పాటుచేసిన జిల్లా సమీక్షా సమావేశం కన్నా రెండో విడత సమీక్ష సమావేశం లో పలు అంశాలను కూలంకషంగా చర్చించడం జరిగిందని అవసరమైన చోట కమిటీల ద్వారా దర్యాప్తు చేసి తద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెండవ విడత సమావేశంలో అధికారులందరూ పూర్తి నివేదికలతో హాజరయ్యి వివరాలను సంతృప్తికరంగా అందించాలని అభినందించారు. రెండో విడత సమీక్ష సమావేశం సహృద్భావ వాతావరణంలో జరగడం సంతోషకరం గా ఉందని ఆయన అన్నారు. రానున్న పది రోజులలో మరోసారి సమావేశం నిర్వహించి ముఖ్యమైన మూడు, నాలుగు అంశాలపై సుదీర్ఘంగా ప్రజాప్రతినిధులు అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పుడు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించాలని సూచించామ న్నారు. ధాన్య సేకరణ లో అలసత్వం వద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారని దానిని గ్రౌండ్ లెవెల్ లో చర్చించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలను తీసుకొని వచ్చి ఎప్పటికప్పుడు వాటిపై పర్యవేక్షించడం గొప్ప విషయమన్నారు. పల్నాడు జిల్లాను జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లోతేటి, మరియు సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ శివ శంకర్ రెడ్డి సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. పలు అంశాలపై శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు లేవనెత్తిన అంశాల గురించి జిల్లా కలెక్టర్ గారికి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అవసరమైన చోట కమిటీల ద్వారా దర్యాప్తు చేపట్టి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. నేడు ఉదయం జిల్లాలోని పలు ప్రాంతాలలో జిల్లా మంత్రులు శ్రీమతి విడుదల రజిని, అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న పలు ప్రాంతాలలో పర్యటించి పంటలను పరిశీలించారని అక్కడ పంట నష్టానికి సంబంధించి రైతులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వంతో చర్చించి తగు విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు శ్రీ లక్ష్మణ రావు, శ్రీ జంగా కృష్ణమూర్తి, శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ నంబూరి శంకర్రావు, బొల్లా బ్రహ్మనాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ క్రిస్టినా, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, రెవిన్యూ డివిజనల్ అధికారి శేషి రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత వైద్య ఆరోగ్య శాఖ, డి ఆర్ డి ఎ, జిల్లా విద్యాశాఖ, %ఎఋఎఋ%, వైయస్సార్ చేయూత తదితర శాఖలు ఏర్పాటు చేసిన పలు స్టాల్ లను పరిశీలించారు.. ఈ సందర్భంగా నవోదయం కార్యక్రమం ద్వారా పూర్తి ని పొంది వాహనాల కొనుగోలుకు మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు, అదేవిధంగా ఆరోగ్య శాఖ ద్వారా అమ్మకు ఆసరా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు..

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై పేర్నినాని సంచలన ఆరోపణలు..



మచిలీపట్నం టౌన్ : అక్టోబర్ 18 ప్రజాపాలన :వైజాక్ వచ్చి పిటిషన్స్ తీసుకుంటాని వచ్చి పిటిషన్స్ తీసుకోండి అంటే అలా కాదు నా మంది ని విడుదల చేస్తే కానీ వెళ్ళాను అంటాడు. అంటే మంత్రులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేసిన నేర చరిత్ర ఉన్నవారికి కొమ్ము కాస్తున్న పవన్ కళ్యాణ్ రాజకీయ్య నాయకుడా లేక ఫ్యాక్షన్ ముఠాకు నాయకుడా చెప్పాలి..ఇంతకు ముందు తిరుపతిలో, విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేదో పెద్ద ప్రజా కార్యక్రమం అని మీరంటారు లేదు అది పెద్ద డ్రామా అని మేమంటాము.మీ కార్యక్రమాన్ని మేము ఆపలేదు, టీవీల నిండా, పేపర్ల నిండా వార్తలు కావలి మళ్ళీ రేపటి నుండి షూటింగ్ లకు వెళ్లిపోవాలి. పవన్ కళ్యాణ్ కు 3 రోజులు షూటింగ్ లో కాళీదొరికింది వచ్చాడు నేను వైజాక్ నుండి కదలను అన్నాడు మరి ఇప్పుడు ఎందుకు వెళ్లిపోతున్నాడు..నేను అనుకున్నాను పర్మనెంట్ గా రూమ్ అద్దెకు తీసుకొని తన వారందరు వచ్చే వరకు ఉంటాడని అనుకున్న ఇంకా 8 మంది లోపల ఉన్నారుగా.. మరి వాళ్ళను వదిలిపెట్టి వెళ్తున్నాడు. పవన్ కళ్యాణ్ ఒకే మాట మీద నిలబడడు, చంద్రబాబు కు ఒక శాపం ఉంది ఆయన నోట నిజం వస్తే ఆయన తల వెయ్యి ముక్కలవుతుందని అలాగే పవన్ కళ్యాణ్ కు మాట మీద నిలబడితే అదే శాపం ఇతనికి ఉందేమో తెలియట్లేదు.రోజుకో మాట మాట్లాడతాడు, పవన్ కళ్యాణ్ కు రాజకీయాల కన్నా చంద్రబాబు ప్రయోజనం, మేలులు పొందాలని, పచ్చగా ఉండాలి కోరుకునే వ్యక్తి, తన అన్నయ్య కన్నా చంద్రబాబు బాగుండాలని కోరుకునే వ్యక్తి పవన్ కళ్యాణ్.అమరావతి గురించి పవన్ కళ్యాణ్ ఒకప్పుడు అన్నాడు అది కుల రాజధాని అని అన్నాడు కర్నూలు వెళితే న నాదృష్టిలో కర్నూల్ రాజధాని అని అన్నాడు, వైజాక్ వెళితే లక్ష శాతం రాజధాని అయ్యే లక్షణాలు ఉన్న పట్టణం అని చెప్పాడు.మీరు మూడు పెళ్లిళ్లు చేసుకోండి అని అంటున్నావు నువ్వు చెడిపోయావ్ కాబట్టి అందరూ చెడిపోవాలని కోరుకుంటున్నావ్, మూడు కాకపోతే ముప్పయ్ పెళ్లికు చేసుకో భరణం ఇస్తున్నావ్..చేసుకుంటున్నావ్ కాకపోతే నీతి సూక్తులు చెప్పేటప్పుడు మనం ఇలాంటి తప్పులు చేయకూడదు.

చాగంటి కోటేశ్వరరావు మాదిరి నీతి సూక్తులు చెప్పకూడదు, గురివింద గింజ కు కిందే నలువు ఉంటుంది కానీ మనకు మొత్తం నలుపె కదా.నాయకులందరూ ఒకనాడు చెప్పారు అమరావతి లో రాజధాని పనికిరాదని కానీ ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారు, ప్రజల కోసం పనిచేసే కమినిస్టులు కూడా ఇంత చెడిపోతారని అనుకోలేదు వీరందరూ చంద్రబాబు కు అమ్ముడుపోయారా లేదా కుల రాజకీయాలు చేస్తున్నారని అనాలా,ఇప్పటికైనా నిబద్ధతో, నీతితో కూడిన రాజకీయాలు చేస్తే శత్రువులు కూడా హర్షిస్తారు. మీ కార్యకర్తలే సిగ్గుపడే విధంగా ఎప్పుడు ఎవరి మాట భుజాన్న వేసుకుంటాడో, ఎవరిని నెత్తిన పెట్టుకుంటాడో తెలియని పరిస్థితి. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత లేని వ్యక్తిగా పవన్ కళ్యాణ్ కు గుర్తింపు వచ్చింది..

## పవన్ ను కలిసిన చాగంటి మురళీకృష్ణ



నరసాపురం, అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ యువనేత, ప్రముఖ వ్యాపారవేత్త చాగంటి మురళీకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో పవన్ కళ్యాణ్ బసచేసిన నోవాటెల్ హోటల్లో పవన్ కళ్యాణ్ ను చాగంటి మురళీకృష్ణ కలిసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పవన్ కళ్యాణ్ సూచించారని మురళీకృష్ణ తెలిపారు.

## కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు




నరసాపురం, అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, ఉద్యోగులను మోసం చేస్తున్నాయని పలువురు సిఐటియు నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక మీరా గ్రంథాలయంలో వంగా సాగర్, బి. శ్రీనివాస్, ఆదిలక్ష్మిల అధ్యక్షతన సిఐటియు మండల మహాసభను నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకులు కౌరు పెద్దిరాజు, మహిళా జిల్లా నాయకురాలు జి. కల్యాణి, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీఐటీయూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యమాలు చేయడానికి ముందుండి పోరాటాలు చేస్తున్న వారికి అండగా నిలవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన చట్టాలు కార్మికులను, ఉద్యోగులను, రైతులను తీవ్ర నిరాశలో ముంచివేసాయని అన్నారు. లేబరుయాక్ట్ ప్రకారం కనీసవేతనాలు రూ.26 వేలు అమలుచేయలేని ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏంఉద్ధరిస్తాయని అన్నారు. ఈ మహాసభలో12 రంగాల కార్మికులు, రత్నకుమారి, త్రిమూర్తులు, రాంబాబు, సుబ్బారావు, మునీశ్వరరావు, దాసు, ఆంజనేయులు, లక్షణ స్వామి, భాస్కరరావు, కార్మికులు పాల్గొన్నారు.

## అర్హత కలిగినవారు ఓటు హక్కు పొందాలి



నరసాపురం, అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :ఓటర్ల నమోదుప్రక్రియ చురుగ్గా సాగుతున్నందున అర్హత కలిగిన వారందరూ ఓటర్లుగా తమ ఓటుహక్కును నమోదు చేయించుకోవాలని తహసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బి.ఎల్.ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కుకోసం ఫారం 6 ను, ఓటు హక్కు తొలగింపు కోసం ఫారం 7, మార్పులు, చేర్పులు, బదిలీలకోసం ఫారం 8 ను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటును ఆధార్ తో అనుసంధానంచేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుందని అన్నారు. ఈ ఓట్లకు సంబంధించిన సమస్యలు, సందేహాల నివృత్తికోసం బిఎల్ఓలను లేదా తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నాగదేవి, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## స్మశాన వాటికి తీరు ఎలా ఉందో చూడండి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 18:దొండపాడు గ్రామస్తులు స్మశాన వాటిక లో గుంట తీయడానికి మోకాళ్ళ లోతు పైగా నీళ్లు బురద ఉండటంతో ఆ మురికి నీటిని బకెట్లతో తోడి తోడి మనుషుల వల్ల కాక ఎంతో ఇబ్బందులు పడుతూ జె,సి,బి మిషన్ తీసుకొచ్చి గుంట తవ్వించిన దొండపాడు గ్రామస్తులుమానవ జీవితం మనిషి బతికున్నప్పుడు ఎలాగో కష్టాలు సుఖదుఃఖాలు తప్పవుఏ మనిషైనా ఎప్పుడో ఒకప్పుడు మరణించక తప్పదు మరణించినప్పుడు అంత్యక్రియలకు తీసుకెళ్లే స్మశాన వాటిక దైవసన్నిధితో సమానం ఇది ప్రతి పల్లెటూరు ఆచార సంప్రదాయం ప్రతి పల్లెటూరు గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ స్మశాన వాటిక పరిస్థితి ఎలా ఉందో దీనిపై గ్రామస్తులు గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఎస్సీ ఎస్టీ అనగా మాల మాదిగ అంటే చులకన చూపు దీనిపై పట్టించుకునే అధికారులు ఎక్కడున్నారో.?పవిత్రంగా భావించే ముస్లిం సమాధులు చూడండి ఎంత చూడముచ్చటగా అందంగా ఉంటాయోఇందు సంప్రదాయం స్మశాన వాటికలు మేడలు కడుతున్నారు ఇవి చూడండిఎస్సీ ఎస్టీ మాల మాదిగ అంటే చులకన చూపు గతంలో ఎప్పుడు మరి ఇప్పుడు ఎప్పుడు మారుద్దో చూస్తూ ఉండి పోవాల్సిందేనా మన బతుకులు పల్లెటూర్లు పట్నానికి పట్టు కమ్మలు అని అంటారు కానీ పల్లెటూర్లో ఏం జరుగుతుందో ఎలా ఉన్నారు ఎవరికైనా తెలుసా ఒక వ్యక్తి మరణించినప్పుడు స్మశాన వాటికి సాగనంపు దారి మార్గం ఉండదు అలాగే మనిషి బతికినంత కాలం ఎన్నో ఇబ్బందులు పడి తుది శ్వాస విడిచినప్పుడు వారిని తీసుకువెళ్లే మార్గం దారి ఊహించలేని మురికి గుంట కంటే దారుణంగా ఉన్న బురద నీళ్లల్లో పెట్టే దృశ్యాలు మీరే చూడండి. గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామము ఎస్సీ ఎస్టీ అనగా మాల మాదిగల పరిస్థితి.

## బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

### క్రీడా పోటీలను ప్రారంభించిన మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు



కారంపూడి... అక్టోబర్18...ప్రజాపాలన.... ప్రతినిధి...:పట్టణంలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడాపోటీలను మంగళవారం కారంపూడి మండలం లోని స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి .ఈ పోటీలకు మండలం లోని అన్ని ఉన్నత పాఠశాల ల నుండి దాదాపుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలను ప్రారంభించడానికి ఎమ్.పి.పి. శారదా శ్రీనివాస రెడ్డి ,మండల విద్యాశాఖాధికారి నాగయ్య సర్పంచ్ ప్రమీల తేజా భాయ్ ఎం. పి.టి.సి సావిత్రి అల్లయ్య , విద్యాకమిటి చైర్మన్ గోపి పాతూరి రామిరెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు , వ్యాయమ ఉపాధ్యాయులు, శ్రీనివాసరావు,రవి కృష్ణ, రమేష్, శివక్రిష్ణ, అంజమ్మ, ప్రమీల, చిన్న రత్తయ్య మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిరులు ఆశ్రమం పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం




బాపట్ల జిల్లా ప్రజా పాలన అక్టోబర్. 18.: బాపట్ల మండలం వెదుళ్ళపల్లిసమీపం జి. బి. సి రోడ్డు ప్రక్కన వంతెన దగ్గర గల బదిరుల ఆశ్రమం పాఠశాలలో 2022 –23 విద్య సంవత్సరానికి గాను ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి బి అరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఒకటి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 120 ఖాళీలు భర్తీ చేయుచున్నారు ఐదేళ్ల నుంచి 14 ఏళ్ల లోపు వయసుగల కనీసం 40 శాతం వినికిడి లోపం గల వైద్య ధ్రువీకరణ పత్రం గల బాల, బాలికల అవకాశం కల్పిస్తున్నట్లు. మరియు సాధారణ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న వివిధ బదిరి విద్యార్థులకు సైతం ప్రవేశం పొందవచ్చును అన్నారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే, విద్యా బోధన కంప్యూటర్ విద్య బోధన, ఉచిత భోజన వసతి వైద్య సౌకర్యాలతో పాటు జగనన్న విద్య కానుక. అమ్మ ఒడి తదితర అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తి వర్తిస్తాయి అన్నారు వివరాలకు .9949004094, 9000013633 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## తాటిపాక జోష్ కుమార్ పుట్టిన రోజు వేడుకలలో ఎమ్మెల్యే కొండేటి



అయినవిల్లి :అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి.:పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వీర విధేయుడు మరియు మండల వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తాటిపాక జోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి మాగం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కాశీ వీర వెంకట సత్యనారాయణ (కాశీ స్టూడియో) ఆధ్వర్యంలో నియోజకవర్గ ,మండల ,గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో జోష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముంబై ప్రాంతానికి వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అక్కడ నుంచి సరాసరి తన శిష్యుడైన జోష్ గ్రామం అయిన మాగం విచ్చేసి. స్వయంగా పుట్టినరోజు కేకును కట్ చేసి ఇలాంటిపుట్టినవరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎల్లప్పుడూఆయురారోగ్యాలతోఉండాలని దీవిస్తూ.తన ప్రేమనుచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు చెల్లి బోయిన శ్రీనివాస్ , బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ , వాసంశెట్టి చిన్న బాబు, వేటుకూరి సుబ్బారావు, వైస్ ఎంపీపీ బయ్యా చిన్నబాబు, మండలం ఎంపీటీసీ సమైఖ్య అధ్యక్షులు యడ్ల కిరణ్ బాబు, పచ్చి మాల సుబ్బారావు ,సర్పంచ్ కాశీ వీర వెంకట సత్యనారాయణ ,సొసైటీ చైర్ పర్సన్ వేటుకూరి కాశీ విశ్వనాథ రాజు, బొంతు రాజేంద్ర , పెట్ట జగన్ ,దొమోటి దుర్గారావు, పులిదిం ప్రభాకర్, ఈతకోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

## జగనన్న కాలనీల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డిఓ రవీందర్రావు



నందిగామ అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల ను త్వరితగతిన పూర్తిచేసి డిసెంబర్ నాటికి గృహప్ర వేశాలు జరపాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో స్థానిక ఆర్డిఓ రవీందర్రావు ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆ ర్డిఓ కార్యాలయంలో ఒక సమీక్ష సమావేశం నిర్వహిం చారు ఈ సమావేశానికి డివిజన్ పరిధిలో ఉన్న తాసి ల్దారులు ఎంపీడీవోలు ఈవోపీఆర్డీలు హౌసింగ్ డిఈ లు ఏఈలు మరియు ఎలక్ట్రికల్ ఏ ఈ లు తదితర అ ధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ జగనన్న కాలనీలు త్వరి తగతిన పూర్తి కావడానికి కావలసిన అని పనులు వేగవంతం చేయాలని వారిని ఆదేశించారు .

## పని చేయించుడే గాని పైసలు ఇచ్చేది లే గ్రామ పంచాయితీ



రాజుపాలెం ప్రజాపాలన: చౌటపాపాయపాలెం గ్రామంలోగ్రామ వార్డు సచివాలయం పారిశుద్ధ్య పని కార్మికు లకు గత నాలుగు నెలలు గా జీతాలు లేక ఆకలితో అలమటిస్తూ అర్ధ ఆకలితో జీవిస్తున్నారువైసిపి గవర్నమెంట్ ప్రవేశపెట్టిన క్లిన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా లిక్లాప్ మిత్రలి వారిచే పని చేయించుడే గాని పైసలు ఇచ్చేది లే అన్నట్లుగా వారి దయనందన జీవితం అగమ్యగోచరంగా ఉందిఇప్పటి కైనా సంధిత అధికారులు స్పందించి వారి జీత భత్యంములు ఇవ్వాలని వారి ప్రగతిని కోరుకుంటున్నామని గ్రామ ప్రజలు తెలిపారు.

## పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి:మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీ వల కురిసిన అకాల వర్షానికి పంటలు బాగా దెబ్బ తిన్నాయి ఈ దెబ్బతిన్న పంటలను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండల పరిధిలోని కోనాయపాలెం గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా అ కాలవర్షాలు,అధిక వర్షాల వలన రైతుల పరిస్తితి చా లా దారుణంగా వుందన్నారుపత్తి మిర్చి,పసుపు, వరి రైతులు ఎక్కువ నష్టపోయారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు వెంటనే తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదే శం పార్టీ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పా ల్గొన్నారు

## చెత్త ను తొలగించండీ.. రక్షణ కల్పించండీ..: జి.యం.సి బాలయోగి కాలనీ



డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం నేడు సోమవారం “ స్పందన “కార్యక్రమం లో రిటైర్డ్ సర్వేరు సబ్బతి సత్యనారాయణ, డంపింగ్ యార్డ్ పై ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే అమలాపురం నియోజకవర్గం అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధి లో ఉన్న జి.ఎం.సి.బాలయోగి కాలనీ లో సుమారు 240 కుటుంబాలు నివసిస్తున్నాయి. వారు ఉపయోగించే వ్యర్ధపదార్థాలు చెత్తాచెదారం , కాలనీ మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి అక్కడే నిల్వ ఉంచడం వలన, అ కాలనీ అంతా దుర్వాసన తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ఆ చెత్త చెదారం వల్ల ఆ ప్రాంతమంతాఈగలు ,దోమలతో నిండిపోయి, వాటివలన గ్రామస్తు లందరు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు ఈ ,విషయమై పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు డంపింగ్ యార్డ్ లో ఉన్న వ్యర్థాలను తొలగించక పోవడంతో , ఆ గ్రామంలో నివసిస్తున్న రిటైర్డ్ సర్వేరు సబ్బతి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన లో జి.ఎం.సి.బాలయోగి కాలనీవాసులు ఈరోజు ఫిర్యాదు చేసారు.

## రైతు అకౌంట్ నుంచి నగదు మాయం




భీమిలి ప్రజాపాలన :మహారాష్ట్ర గౌరవనీయులైన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారికి విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం గ్రామం బుల్లి సూర్యనారాయణ %ూ/ూ% లేటు జట్లయ్య యొక్క బ్యాంకు ఖాతా నుండి 30 వేల రూపాయలు మాయం అయిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే పద్మనాభం బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ లో ఖాతా కలిగి ఉన్న నా యొక్క ఖాతా నెంబర్ 040 61 0 1 0 0 6 3 9 9 0 గల ఖాతా నుండి వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం 30000 రూపాయలు పొదుపు దాచుకున్నాను డబ్బును వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం తేదీ 9-8-22న మా గ్రామానికి దగ్గరగా ఉన్న రేవుడి గ్రామం పీహెచ్ఈ ఎదురుగా ఉన్న ఎస్బిఐ సేవా కేంద్రం వద్దకు వెళ్లి డబ్బులు నా ఆధార్ కార్డు ద్వారా మిత్రులకు చేద్దామని వెళ్లాను ఈ కేంద్రంలో డబ్బులు చెక్ చేయగా నా ఖాతాలో 32,617 రూపాయలు ఉన్నాయి అని నాకు తెలియజేశారు , పొంతన లేని సమాధానం చెప్పారు ఈ విషయంపై వైజాగ్ కలెక్టర్ కార్యాలయం స్పందనలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. తదుపరి పద్మనాభం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు

### వేటపాలెం మండలంలో ఘన స్వాగతం.. సమస్యలను గుర్తించి పరిష్కరించటమే ధ్యేయం



వేటపాలెం, అక్టోబర్ 18, ప్రజాపాలన : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో, ముఖ్యమంత్రి జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించటమే ధ్యేయంగా, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని, వైయ స్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు స్పష్టం చేశారు. వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయితీ, దేశా యిపేట-2 సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమం లో,పాల్గొన్న వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ కు, ఘన స్వాగతం లభించింది. మంగళ హారతులు ఇస్తూ, మహిళలు ఘనంగా స్వాగతం పలికి,ఆప్యాయంగా సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు వివరించటంతో పాటు, సంబంధిత కరపత్రాలను వెంకటేష్ అందజేశారు.కార్యక్రమం లో, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, దేశాయిపేట చల్లా జనార్దన్, మాజీసర్పంచ్ లు కట్టా గంగయ్య, లేళ్ల శ్రీధర్, బండికళ్ల నరేష్, బట్ట శ్రీనివాసరావు, దంతం.మంతు, బొడ్డు సుబ్బారావు, కర్ణ ప్రసాద్, చీరాల ఆర్‌బికె ఛైర్మన్ కావూరి రమణారెడ్డి,వేటపాలెం ఆర్‌బికె ఛైర్మన్ పల్ల ప్రోలు శ్రీనివాసరావు, గవిని శ్రీనివాసరావు, పృధ్వి చంద్రమోహన్, బట్టా లీలా, జిడుగు మస్తాన్, గవిని వెంకట్రావు, నంగు ప్రభాకర్ రెడ్డి, బొమిడినాగరాజు,ఆవుల అశోక్, సజ్జా చంద్ర శేఖర్, తలారి శ్రీను, సాయిల.వాసుదేవ,రొండా భరత్, బాంబే సురేష్, ప్రత్తి వెంకటసుబ్బారావు, ప్రతి చంద్రశేఖర్, చీదెళ్ళ సురేష్, వల్లంపట్ల సురేష్, వంకా శ్రీనివాసరావు, మేడూరి విద్యాసాగర్ రావు, వల్లంపట్ల మురళి, ఆత్మకూరు సుధాక ర్, గొడవర్తి రామకృష్ణ, మాజేటి సుబ్బారావు, ఊటుకూరి కోటి స్వామి గుప్తా, చుండూరి రమణ, చుండూరి సురేష్, చుండూరు నాగాంజనే యులు, ఐడియా సుబ్బారావు, పొన్నూరు కిషోర్, పొన్నూరు శ్యామ్, యెనిశెట్టి శేషు, షకీల్, కజ్జి, ఖాదర్, హౌలే, జమ్మి ప్రసాద్ రెడ్డి, రాఘ వ, అందే కృష్ణ, కరణం మురళికృష్ణ, ఆసాది అంకాళరెడ్డి, పృథ్వి ధనుంజయ, కావూరి బాలకోటి రెడ్డి, ఎరిపిల్లి రమణ, రమేష్, యాతంక్రాం తి, వాసిమళ్ల బ్రదర్స్, దేవరపల్లి నరేష్, గోసాలఅశోక్, కౌన్సిలర్లు, వాలంటీర్లు, సచివాలయ, మెప్మా ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మమూరు కాలువ పై, బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ కు వినతి



పర్చూరు, అక్టోబర్ 18, ప్రజాపాలన : చీరాల - అద్దంకి రోడ్డులోని, సంతరావూరు గ్రామపరిధిలో, కొమ్మమూరు కాలువపై మూడు బ్రిడ్జిలు నిర్మించాలని, చిన్నగంజాం మండల పర్యటనకు వచ్చిన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు సంతరావూరు టిడిపి నాయకుల వినతి పత్రం అందజేశారు. ఈ కాలువపై బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడంతో రాకపోకలు నిలిచి పోయాయని, గత మూడు సంవత్సరాలుగా రవాణాకు తీవ్ర అంతరాయం కలుగు తుందన్నారు. సుమారు 25 గ్రామాలకు ఈ బ్రిడ్జ వారధిగా నిలుస్తుందని వివరించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి దెబ్బతినడం తో, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆతిన సురేష్ , ఎలిది సుబ్బారావు, పర్చూరు నియోజకవర్గ తెలుగు యువత దేవతోటి నాగరాజు, గ్రామస్తులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలెక్టర్ ను కోరారు.

## వ్యవసాయ అధికారులు నమోదు చేసిన ఇ క్రాప్ వివరాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్:18 .రైతులు పండించిన పంటలకు తప్పనిసరిగా ఇ క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్. రైతులకు సూచించారు. మంగళవారం చిన్నగంజాం మండలం గొనసపూడి, సంతారావూరు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పంటల ఇ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గొనసపూడి, సంతరావూరు గ్రామాల్లో రైతులు వేసిన మిర్చి పంట పొలాలను పరిశీలించారు. వ్యవసాయ అధికారులు నమోదు చేసిన ఇ క్రాప్ వివరాలను తనిఖీ చేశారు. రైతులు పండించే పంటలను మాత్రమే ఇ.క్రాప్ నమోదు చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ గత సంవత్సరంలో ఏ రకాల పంటలు వేశారని రైతులను అడిగి తెలుసుకున్నారు. మిరప రైతులు ఎకరాకు 70వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. పరిస్థితులు బాగుంటే లాభాలు వస్తాయని కలెక్టర్ కు రైతులు వివరించారు. జిల్లా కలెక్టర్ మిరప , శనగ ,పత్తి పంటలకు ఖర్చు ఎ%శీ%త,దిగుబడి ఎ%శీ%త వస్తుంది. ఆదాయం ఎ%శీ%త వస్తుందనే వివరాలను రైతులనుఅడిగితెలుసుకున్నారు.సంతరావూరు వద్ద కొమ్మూరు కాలువ పై బ్రిడ్జి 1931 సంవత్సరంలో నిర్మించారని ఇప్పుడు శిథిలావస్థకు వచ్చిందని కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ కు అర్జీలు ఇచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బ్రిడ్జి నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, చీరాల వ్యవసాయ శాఖ ఎ. డి.ఉషారాణి, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ప్రభాకర్, వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరిన'రగ్ ఉత్సవ్- ది నాట్ సో ఆర్డినరీ'



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో అతిపెద్ద సంస్థ అయిన జైపూర్ రగ్గులు తమ ఎంతో ఇష్టపడే రగ్ ఉత్సవ్ - నాట్ సో ఆర్డినరీ చివరి దశలోకి ప్రవేశించబోతున్నట్లు ప్రకటించింది. హస్తకళాకారులను, వినియోగదారుని ఒకచోట చేర్చే ఈ ఉపక్రమం, కార్పెట్ ను నేయడం ఎలాగో తెలుసుకోవడం కోసం భారీ సంఖ్యలో కస్టమర్లను చేరుకోవడంతో పాటు, టాప్‌లైన్‌లో కూడా గణనీయమైన పెరుగుదలకు దారితీసింది. రగ్ ఉత్సవ్ త్వరలో ముగియనున్నందున దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్లు వేలవేల ప్రీమియం నాణ్యత, ప్రత్యేకమైన స్టైల్స్, డిజైన్‌లు మరియు హ్యాండ్ నాట్‌డ్, హ్యాండ్ టఫ్టెడ్, హ్యాండ్లూమ్, ఫ్లాట్ వీవ్ ధుర్రీల రంగులను 60 శాతం వరకు తగ్గింపు వరకు, ఎంచుకోవడానికి చాలా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి అన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం



నరసాపురం, అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో గతంలో జరిగిన అభివృద్ధి అంతా తెదేపా హయాంలోనే జరిగిందని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. నరసాపురం మండలం గొంది గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంది గ్రామం తెదేపాకు అనుకూలమైన గ్రామమని గ్రామంలో తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వవైభవం రావడం సంతోషకరమని తెదేపా హయంలోనే ఇక్కడ అభివృద్ధి జరిగిందని అన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామం అయిందని ఆయన ఎద్దేవా చేశారు.ఈ గ్రామ ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి బ్రతికే చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలని ప్రభుత్వ అసమర్ధతతో వీరంతా పస్తులతో అలమటించే రోజులకు చేరువయ్యారని ఆయన విమర్శించారు. ఇటీవల వచ్చిన వరదలకు మాధవాయి పాలెం, కాజా డ్రైన్లు, అవుట్ పాస్ స్లూయిజ్ గేట్లు కొట్టుకుపోవడం పంటచేలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శంకరపు వెంకటేశ్వర్లు, తిరుమాని అర్జునరావు, యిబ్బా కేశవ, పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడ దేవ చింతయ్య, పెదపాటి శాంతరాజు, శీలబోయిన ఏడుకొండలు, శీలబోయిన రాంబాబు, యర్రంశెట్టి శేషారావు, యర్రంశెట్టి నరసింహారావు, పెదపాటి రత్నరాజు, మోకా రామకృష్ణ, మోకా నాగేశ్వరరావు, మోకా ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఫలించిన కొల్లు రవీంద్ర పోరాటం - కదలిన ప్రభుత్వ యంత్రాంగం



మచిలీపట్నం టౌన్: అక్టోబర్ 18 ప్రజాపాలన: ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం, మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటంతో కొల్లురవీంద్ర వెంటనే స్పందించి వర్షానికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను తెలుసుకుని సోమవారం రైతులను, స్థానికప్రజలను వెంట పెట్టుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి తక్షణమే రైతులను, స్థానిక ప్రజలను ఆదుకోవాలని పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడంతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చి మంగళవారం నాడు డ్రైనేజ్, వ్యవసాయ అధికారులు బాధిత గ్రామాలైన గోపువానిపాలెం, కొత్తపూడి, మంగిన పూడి గ్రామాలలో పర్యటించి తాళ్ళపాళ్ళం డ్రైన్‌ను పరిశీలించి సమస్య తీవ్రతను తెలుసుకునే ప్రయత్నం చేయడం జరిగింది. కొల్లు రవీంద్ర సూచన మేరకు స్థానిక పార్లమెంట్ రైతు అధ్యక్షుడు గోపుసత్యనారాయణ, మెండు భానుమూర్తి, వాలిశెట్టి తిరుమల రావులు అధికారులతో కలసి గ్రామాలలో పర్యటించి రైతు సమస్యలను, స్తానిక ప్రజల సమస్యలను అధికారులకు వివరించడం జరిగింది. దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీఇవ్వడం జరిగింది. అధికారులలో కదలిక వచ్చి గ్రామాల్లో పర్యటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు, కొల్లు రవీంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి ని కలిసిన సలహామండలి సభ్యులు పి. లక్ష్మీ భీమేష్




పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిశాము అని అదే మండలి సలహా సభ్యులు (పారిశ్రామిక వేత్తల విభాగం)పి. లక్ష్మీ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గారికి పారిశ్రామిక వేత్తలు విద్యుత్ రంగంలో ఎదుర్కొంటున్న అంశాలపై సూచనలు చేశాము అని, ముఖ్యంగా "ట్రూప్" చార్జీలు విషయం లో ఒక పరిశ్రమ, గృహ, వ్యాపార విద్యుత్ వాడకం దారుడు తన విద్యుత్ కనెక్షన్ రద్దు పరచుకుని, బకాయిలు మొత్తం చెల్లింపు చేసి క్లియరెన్స్ తీసుకుని ఆ ప్రాంతంలో మరొకరు విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే వారికి పాత ట్రూప్ ఛార్జీలు కట్టమని డిస్కోమ్స్ నోటీసులు జారీ చేసిన అంశంపై, సర్వీసు రద్దు చేసుకున్న వారికి మినహాయింపు ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు కోరిన అంశాన్ని ఛైర్మన్ గారికి తెలిపాము అని,భారీవర్షాలు కారణంగా మీటరింగ్ క్యూబికల్ కాలిపోతే డిస్కోమ్స్ చార్జీలు వసూలు చేస్తున్నారు అని దీనిపై కూడా పారిశ్రామికవేత్తలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని, దీనిపై మినహాయింపు ఇవ్వాలని డిస్కమ్స్ కి తగు ఆఆదేశాలు జారీ చేసి ఆంధ్రప్రదేశ్ లోని పారిశ్రామిక రంగానికి చేయూత నివ్వాలని కోరడం జరిగింది అని తెలిపారు.

## కొండంత ఊరట నిచ్చిన టిడిపి ఇన్చార్జి కొండయ్య



చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : విద్యుత్ ఘాతంతో దుర్మరణం పాలైన శామ్యూల్ కుటుంబాన్ని ఓదారుస్తూ, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, టిడిపి ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య, ఆ కుటుంబానికి కొండంత ఊరటను ఇచ్చారు. చీరాల మండలం విజయనగర్ కాలనీ లో, ఇటీవల విద్యుత్ ఘాతంతో కాకాణి శామ్యూల్ ట్రాన్స్ఫార్మర్స్ పైనే మృతిచెందిన విషయం విదితమే. ఆర్థిక ఇబ్బందులలో నానా అవస్థలు పడుతున్న శామ్యూల్ కుటుంబానికి, అండగా నిలబడి,వారికి న్యాయం జరిగేంత వరకు, పోరాటం కొనసాగిస్తామని ప్రజా సంఘాలు, ఇతర పలు సంఘాల, పార్టీల నేతలు చేపట్టిన తీవ్రస్థాయి ఆందోళన కార్యక్రమంలో టిడిపి యువనేత అమర్నాథ్ కూడా పాల్గొనడం, టీడీపీ ఇంచార్జి కొండయ్య, ఆయన కుమారుడు అమర్నాద్ లకు, చీరాల ప్రజలపై ఉన్న అభిమానాన్ని వెల్లడి చేస్తుందన్నారు.ఆ సందర్భంగా శ్యామ్యూల్ కుటుంబానికి , తన కుమారుడు, టిడిపి యువనేత అమర్నాథ్ ప్రకటించిన విధంగా, లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని, టిడిపి ఇంచార్జి యం.యం.కొండయ్య అంద చేశారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యాలరావు,భగత్ సింగ్, ఇతర నేతలు మాట్లాడుతూ, ఇటీవల విజయ్‌నగర్ కాలనీలో విద్యుత్‌ఘాతానికి గురై, మరణించిన కాకాణిశామ్యూల్ కుటుంబానికి న్యాయం చేయాలని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య తనయుడైన టిడిపి యువనేత గౌరీ అమర్నాథ్, తమతో పాటు బహిరంగ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన డం అభినందనీయమన్నారు.ఆ సమయంలో శ్యామ్యూల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని, లక్ష రూపాయల ఆర్థిక సహా యం చేస్తానని ప్రకటించటం, టిడిపి ఇన్చార్జి కొండయ్య ఇచ్చిన హామీ మేరకు, లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేసి, తమ మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశ్నించారు. ప్రజల మంచి కోరేవాడే, నిజమైన మంచి రాజకీయ నాయకుడు అవుతారని, ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.వైసిపి ఎం.ఎల్.సి.పోతుల సునీత స్వయంగా ఆరోజు హాజరై, వారు ఇచ్చిన హామీలను అంగీకరించి, నిరసన ప్రదర్శనను విరమించామని గుర్తు చేశారు.ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరారు. తొలుత టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ యం.యం.కొండయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు పిల్లి మాణిక్యాలరావు, బీఎస్పీ నేత భగత్ సింగ్ తది తరులు, శామ్యూల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లి మాణిక్యాలరావు, శ్రీనివాస తేజ, కౌతవరపు జనార్దన్, నాగేశ్వరరావు, సాయి కిషోర్, గంజి పురుషోత్తం, బహుజన సమాజ్ పార్టీ నాయ కులు భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## థాట్ వర్క్స్ కంపెనీకి ఇద్దరు సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక




చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : : ప్రపంచ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ థాట్ వర్క్స్ కంపెనీకి, ఇద్దరు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా తెలియజేశారు.1993లో అమెరికాలోని చికాగో లో స్థాపించబడిన, గ్లోబల్ టెక్నాలజి సంబంధించిన ప్రపంచ వ్యాప్త ప్రముఖ కంపెనీ,థాట్ వర్క్స్ కంపెనీ అని,భారత దేశములో ఈ కంపెనీకు బెంగుళూరు, చెన్నై, గుడ్ గావ్, హైదరాబాద్, ముంబై, పూనేలలో బ్రాంచీలు కల ప్రముఖ కంపెనీకి తమ కళాశాల విద్యార్థినులు ఎంపికవటం తమకు ఎంత గర్వకారణంగా ఉందని, హర్షం వ్యక్తం చేశారు.2023 సంవత్సరంలో ఇంజినీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు, నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో భాగముగా, మొదటగా ఆన్ లైన్ టెస్ట్ నందు, 137 మంది పాల్గొనగా, అందులో కోడ్ పేరింగ్ టెస్ట్ కు 40 మంది అర్హత సాధించగా, అందులో 11 మంది టెక్నికల్ ఇంటర్వ్యూకు అర్హత సాధించగా, అందులో హెచ్.ఆర్. రౌండ్ కు ముగ్గురు ఎంపిక కాగా, అందులో ఇద్దరు విద్యార్థినులు యల్.సాహితి, పి.మమతలు (సి.యస్.ఇ. విభాగము) ఎంపికైనట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థినికి రు.11.10 లక్షల వార్షిక వేతనము మరియు ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. వీరికి రెండవ సంవత్సరం నుండి సి, సి డబుల్ ప్లస్ పైథాన్, యాప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో శిక్షణ ఇవ్వడం వలన ఈ ఎంపికలను సాధించినట్లు తెలిపారు.థాట్ వర్క్స్ కంపెనీ వారు నిర్వహించిన, ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు, సి.యస్. ఇ విభాగాధిపతి డా. పి.హరిణి, డా. సి. సుబ్బారావు ( డైరక్టర్, అక్రిడిటేషన్స్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## శ్రీదేవి ఓ లెజెండ్..: బోనీకపూర్



అతిలోక సుందరి శ్రీదేవి తనయగా..బోనీకపూర్ వారసురాలిగా జాన్వీ కపూర్ కెరీర్ బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతుంది. స్టార్ కిడ్ గా ఎంట్రీ ఇచ్చిన అమ్మడి వెంట బడా బ్యానర్లే క్యూ కడుతున్నాయి. 'ధడక్' తో మొదలైన ప్రయాణం 'గుడ్ లక్ జెర్రీ' వరకూ అంతా సాఫీగానే సాగిపోతుంది. ఇప్పటివరకూ అమ్మడికి చెప్పుకోదగ్గ భారీ సక్సెస్ లేదు.కానీ అవకాశాల పరంగా ఢోకా లేదు. ధర్మప్రొడక్షన్స్ లాంటి నయా బ్యానర్లు ఏరికోరి మరీ జాన్వీని ఎంపిక చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాన్వీ నెపోటిజం బారిన పడింది. దీంతో నెట్టింట ట్రో లింగ్ ని ఎదుర్కోంది. ఇటీవలే జాన్వీ నటిస్తోన్న 'మిలీ' ట్రైలర్ రిలీజ్ అయింది. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. కోల్డ్ స్టోరేజీలో కూరుకుపోయే అమ్మాయి పాత్రలో జాన్వీ మెప్పిస్తుంది.దీంతో మొన్న విమర్శించిన నోళ్లే జాన్వీపై ప్రశంసలు కురిపిస్తున్నాయి. శ్రీదేవిలాగే జాన్వీసైతం తల్లి తరహాలో దూసుకుపోతుందని...తన పాత్రల ఎంపికలో తల్లినే తలపిస్తుందని ప్రశంసలు గుప్పిస్తున్నారు. తాజాగా ఈ ప్రశంసలపై బోనీ అసంతృప్తిని వ్యక్తం చేసారు.'శ్రీదేవితో జాన్వీని పోల్చవద్దని అభ్యర్థించారు. శ్రీదేవి ఒక లెజెండరీ నటి. ఆమెతో జాన్వీని పోల్చడం తగదు. పోలిక హుందాగా ఉండాలి. లెజెండ్ తో పోల్చేటప్పుడు చాలా విషయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అలాగని జాన్వీని తక్కువ చేయడం కాదు. జాన్వీ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకునే ప్రయత్నాల్లో ఉంది.'మిలీ' లో బేబీ మంచి స్టెప్పులు వేస్తోందని.. తన నటనతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని' బోనీ తెలిపారు. దీంతో మొన్నటి సన్నివేశాన్ని గుర్తు చేసుకునే బోనీ జాన్వీ విషయంలో అలా స్పందించారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వీక్ డే కూడా ఫుల్ స్ట్రాంగ్



తెలుగు ప్రేక్షకులకు ఒక సినిమా నచ్చితే భాషా భేదం లేకుండా ఏ స్థాయిలో ఆదరిస్తారు అనడానికి 'కాంతార' సినిమా కొత్త రుజువుగా నిలుస్తోంది. ఈ కన్నడ డబ్బింగ్ సినిమాకు తెలుగులో వస్తున్న స్పందన చూసి కన్నడిగులు కూడా ఆశ్చర్యపోయే పరిస్థితి కనిపిస్తోంది.గత నెల 30 కర్ణాటకలో విడుదలై అక్కడ అద్భుత స్పందన తెచ్చుకున్న ఈ చిత్రాన్ని కన్నడలో చూసేందుకు హైదరాబాద్ లాంటి సిటీల్లో జనం ఎగబడ్డారు. అది చూసి ఆలస్యం చేయకుండా చకచకా డబ్బింగ్ చేసి గత శనివారం తెలుగులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు.కన్నడలో తొలి రెండు రోజుల్లో వచ్చిన వసూళ్ల కంటే తెలుగులో ఈ చిత్రానికి శని ఆదివారాల్లో వచ్చిన కలెక్షన్లు ఎక్కువ కావడం విశేషం. 'కేజీఎఫ్' లాంటి ఎలివేషన్లు మాస్ అంశాలు పుష్కలంగా ఉన్న సినిమాను ఆదరించడం ఓకే కానీ... ఇలా తమ ప్రాంత ఆచారాల చుట్టూ తిరిగే ఇలాంటి సినిమాను తెలుగు ప్రేక్షకులు ఈ స్థాయిలో నెత్తిన పెట్టుకోవడం కన్నడిగులకే చాలా ఆశ్చర్యంగా అనిపిస్తోంది.ఎలాంటి సినిమా అయినా.. ఆదివారం దాటాక వీక్ అవుతుంటుంది. సోమవారం నుంచి వసూళ్లు ఒక్కసారిగా డ్రాప్ అవుతాయి. దసరా సినిమా 'గాడ్ ఫాదర్'కు కూడా ఈ డ్రాప్ తప్పలేదు. కానీ 'కాంతార' వసూళ్లు మాత్రం సోమవారం కూడా నిలకడగానే ఉన్నాయి.వీకెండ్ అయిపోయింది కాబట్టి కలెక్షన్లు కొంతమేర తగ్గాయి కానీ.. అది పెద్ద డ్రాప్ అయితే కాదు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్లో తొలి రోజు ఒక్క థియేటర్తో మొదలై రెండో రోజుకు రెండు థియేటర్లకు పెరిగిన ఈ సినిమా సోమవారం రెండు చోట్లా ఫస్ట్ సెకండ్ షోలకు దాదాపుగా హౌస్ ఫుల్స్తో నడిచింది.మల్టీప్లెక్సుల్లోనూ ప్యాక్డ్ హౌసెస్తో రన్ అవుతోందీ చిత్రం. డిమాండ్ చూసి స్క్రీన్లు షోలు పెంచుతూనే ఉన్నారు. ఈ వారం నాలుగు కొత్త సినిమాలు రిలీజవుతున్నప్పటికీ.. 'కాంతార'కు క్రేజ్ తగ్గేలా కనిపించడం లేదు. కొత్త సినిమాలు దీన్ని చూసి భయపడే పరిస్థితి కనిపిస్తోంది. ఫుల్ రన్లో ఈ సినిమాకు పాతిక కోట్లకు తక్కువ గ్రాస్ వచ్చేలా కనిపించడం లేదు.

## కోలీవుడ్ స్టార్ టాలీవుడ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టాడా?



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీ 'వారీసు. ఇదే మూవీని తెలుగులో 'వారసుడు' పేరుతో రిలీజ్ చేయబోతున్న విషయం తెలిసిందే. ద్వి భాషా చిత్రంగా ప్రచారం జరుగుతున్నా ఈ మూవీని తమిళంలో మాత్రమే నిర్మిస్తున్నారు. తెలుగులో డబ్బింగ్ చేయబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ మూవీకి వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు.రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీపై తెలుగుతో పాటు తమిళంలోనూ భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీని వచ్చే ఏడాది సంక్రాంతికి రెండు భాషల్లోనూ రిలీజ్ చేయబోతున్నారు.ఇంతకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే మొదలు పెట్టిన చిత్ర బృందం ప్రమోషన్స్ ని త్వరలో ప్రారంభించబోతోంది. దీపావళి సందర్భంగా ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని విడుదల చేయబోతున్నారు.కంప్లీట్ ఫ్యామిలీ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ రిలీజ్ కు రెడీ అవుతున్న వేళ తమిళ స్టార్ హీరో విజయ్ తెలుగులో క్రేజీ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ కి సినిమా చేయబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగులో దిల్ రాజు వంశీ పైడిపల్లితో కలిసి తొలిసారి 'వారీసు' కోసం పని చేస్తున్న విజయ్ తాజాగా మరో తెలుగు ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీ మేకర్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది.ఇప్పటికే మైత్రీ మూవీ మేకర్స్ వారి వద్ద భారీ ప్రాజెక్ట్ కోసం హీరో విజయ్ అడ్వాన్స్ కూడా తీసుకున్నాడని అట్లీ కుమార్ తోనూ మైత్రీ మూవీ మేకర్స్ వారు ఇటీవల ఈ ప్రాజెక్ట్ విషయమై చర్చించారని అతనికి కూడా భారీ మొత్తంలో అడ్వాన్స్ కూడా ఇచ్చారని వార్తలు వినిపిస్తున్నాయి.విజయ్ అట్లీ కుమార్ ల కాంబినేషన్ లో ఇప్పటి వరకు తేరీ మెర్సల్ బిగిల్ వంటి సినిమాలొచ్చిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ వీరిద్దరితో చేయనున్న మూవీ నాలుగవది. ఈ మూవీని వచ్చే ఏడాది చివరలో ప్రారంభిస్తారట. విజయ్ 'వారీసు' తరువాత లోకేష్ కనగరాజ్ తో ఓ మూవీ చేయబోతున్నాడు. దాని తరువాతే అట్లీ మూవీ వుంటుందట.

## పూరీ బుట్టలో పడే నెక్స్ట్ హీరో ఎవరు..?



టాలీవుడ్ లో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ గా పూరీ జగన్నాథ్ కు పేరుంది. దాదాపు స్టార్ హీరోలందరితో వర్క్ చేసిన పూరీ.. తన కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్స్ – సూపర్ హిట్లు అందుకున్నాడు. అయితే గత కొంతకాలంగా దర్శకుడికి ఏదీ కలిసి రావడం లేదు. ఒకప్పుడు తమతో సినిమా చేయమని వెంటబడ్డ హీరోలు సైతం.. ఇప్పుడు మొహం చాటేసే పరిస్థితి వచ్చింది.విజయ్ దేవరకొండ హీరోగా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిన "లైగర్" చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మిగిలింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఏ దశలోనూ ఆకట్టుకోలేకపోయింది. దీంతో పూరీ ఎన్నడూ లేనంత నెగెటివిటీని ఎదుర్కోవాల్సి వచ్చింది.ఒక అద్భుతమైన చిత్రంతో అందరినీ ఆశ్చర్యపరుస్తారని అందరూ అనుకుంటే.. పూరీ జగన్నాథ్ ఒక చెత్త సినిమాతో వచ్చాడని ట్రోల్ చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్టార్ హీరోలే కాదు.. మీడియం రేంజ్ హీరోలు కూడా పూరీతో సినిమా చేయడానికి ఆసక్తి చూపడం లేదనే టాక్ వినిపిస్తోంది.వాస్తవానికి 'లైగర్' ప్రేక్షకుల ముందుకు రాకముందే పూరీ – విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో 'జనగణమన' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్ ని సెట్స్ మీదకు తీసుకొచ్చారు. అయితే ఆ సినిమాని ప్రస్తుతానికి పూర్తిగా పక్కన పెట్టేసినట్లు తెలుస్తోంది. దీంతో దర్శకుడు ఇప్పుడు తన తదుపరి చిత్రంలో నటించే హీరో కోసం వెతుకుతున్నాడు.నందమూరి బాలకృష్ణ లేదా రామ్ పోతినేని లతో పూరీ జగన్నాథ్ తన తదుపరి చిత్రాన్ని చేసే అవకాశాలు ఉన్నాయని వార్తలు వచ్చాయి. కానీ ఇంకా ఏదీ ఖరారు కాలేదు. అందులోనూ వీరిద్దరూ ప్రస్తుతం 'లైగర్' తర్వాత పెద్ద హీరోలను ఒప్పించడం చాలా కష్టం కాబట్టి... పూరీ యంగ్ హీరోలను ట్రై చేయడం మంచిదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రస్తుతమున్న టాలీవుడ్ కుర్ర హీరోలలో విశ్వక్ సేన్ అయితే పూరీ జగన్నాథ్ సినిమాకు సరిగ్గా సరిపోవచ్చు. అలానే 'డీజే టిల్లు' హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాడు. అక్కినేని హీరోలు నాగచైతన్య మరియు అఖిల్ లను పూరీ ప్రయత్నించవచ్చు. మరి పూరీ ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

## బన్నీ-చరణ్ ఓ మల్టీస్టారర్.. ఇదిగో టైటిల్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. ఇద్దరూ మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోలే. భారీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ తమదైన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ అటు చరణ్ ఇటు బన్నీ.. పాన్ ఇండియా స్థాయిలో స్టార్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు. అలాంటి ఈ హీరోలు ఇద్దరు కలిసి ఓ మల్టీస్టారర్ సినిమా చేస్తే.. అబ్బబ్బా ఆ ఊహే ఎంత అద్భుతంగా ఉందో కదా! అయితే ఇది ఊహ కాదండోయ్ నిజం.టాలీవుడ్ కు చెందిన ఓ బడా నిర్మాత రామ్ చరణ్–అల్లు అర్జున్ కాంబోలో మల్టీస్టారర్ సినిమా చేయాలని బలంగా కోరుకుంటున్నారు. ఇంతకీ ఆ బడా నిర్మాత మరెవరో కాదు అల్లు అరవింద్. అవును ఈయన తన కొడుకు బన్నీ మేనల్లుడు చరణ్ తో మల్టీస్టారర్ చేయాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారట. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు.అంతేకాదు టైటిల్ కూడా లాక్ చేశారు. తాజాగా ప్రముఖ పాపులర్ టీవీ షో 'ఆలీతో సరదాగా' లో పాల్గొన్న అల్లు అరవింద్.. ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. అయితే ఈ కార్యక్రమంలో 'భవిష్యత్తులో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై ఎటువంటి సినిమాలు ఎక్స్పెక్ట్ చేయవచ్చు?' అని ఆలీ ప్రశ్నించాడు.అందుకు అల్లు అరవింద్ 'ప్రేక్షకుల ఎక్స్పెక్టేషన్స్ ఎలా ఉన్నాయో.. కానీ నాకు ఒక కోరిక ఉంది. గీతా ఆర్ట్స్ లో అల్లు అర్జున్ రామ్ చరణ్ లతో మల్టీస్టారర్ చేయాలని అనుకుంటున్నాను. అందుకోసం పదేళ్ల క్రితం 'చరణ్ – అర్జున్' అనే టైటిల్ ను రిజిస్టర్ చేయించా. ఆ టైటిల్ ని ఇప్పటికీ ప్రతి ఏడాది రెన్యువల్ చేస్తున్నాను. ఎప్పటికైనా సరే ఈ సినిమా పట్టాలెక్కుతుందనే ఆశ నాకు బలంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చారు.అల్లు అరవింద్ వ్యాఖ్యలతో మెగా ఫాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. వాస్తవానికి అల్లు అర్జున్ రామ్ చరణ్ లు కలిసి ఆల్రెడీ ఓ సినిమా చేశారు. అదే 'ఎవడు'. అయితే ఈ సినిమాలో రామ్ చరణ్ హీరో కాగా.. బన్నీ గెస్ట్ రోల్ చేశాడు. ఇద్దరూ కలిసి ఒకే ఫ్రేములో కూడా కనిపించరు.

## ఆ డైరెక్టర్ ని సాయిపల్లవి రప్ఫాడించేసిందా?



సాయిపల్లవి కథల ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆషామాషీ కథల్లో నటించదు. పాత్రలో అసభ్యత ఉండ కూడదు. గ్లామర్ సీన్లు..పెదవి ముద్దులు ..రొమాంటిక్ సీన్లు అంటే గిట్టవు. అవి ఉంటే ఎన్ని కోట్లు పారితోషికం ఆఫర్ చేసినా నో చెప్పేస్తుంది. మనీ కాదు..సినిమాలో మ్యాటర్ ఉండాలి. అంతకు మంచి తన పాత్రకు ప్రాముఖ్యత ఉండాలి అని కరాఖండీగా చెప్పేస్తుంది.అవన్నీ పక్కాగా ఉంటేనే ప్రాజెక్ట్ కి సంతకం చేస్తుంది. రొమాంటిక్ సీన్స్ గురించి సంతకం పెట్టే ముందు అడుగుతుంది. అన్ని తన కి అనుకూలంగా ఉంటనే కమిట్ అవుతుంది. లేదంటే నో చెప్పేస్తుంది. మెగాస్టార్ చిరంజీవితో డాన్సుల్లో పోటీ పడాలి తప్ప! చెల్లెలు పాత్ర చేస్తే ఏం కిక్కేం వస్తుందని మెగా ఆఫర్ ని వదులుకున్న ఘనాపాటి.అలాంటి బ్యూటీని దర్శకుడు ఓ విషయంలో బాగానే ఇబ్బంది పెట్టినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా సాయిపల్లవినే రివీల్ చేసింది. ఆ మధ్య ఓ సినిమాలో ఎలాంటి రొమాంటిక్ సీన్లు లేవని ఒప్పుకుందట. అయితే సగం సినిమా షూటింగ్ పూర్తయ్యాక లిప్ లాక్ సీన్ చేయాలని ఆ మూవీ డైరెక్టర్ సాయి పల్లవిపై ఒత్తిడి తీసుకొచ్చాడట.కమిట్ మెంట్ ఇచ్చావ్..తప్పక చేసి తీరాలని పట్టుబట్టాడుట. కానీ అందుకు సాయి పల్లవి ఏమాత్రం ఒప్పుకోలేదుట. సినిమా అయినా వదిలేస్తాను గానీ..అలాంటి సీన్లలో నటించనని కరాఖండీగా చేప్పేసిందిట. అయినా ఈ విషయాన్ని నాకు ముందు చెప్పలేదుగా..మధ్యలో ఈ తిక మకలేంటని బదాయించేసిందట. ఇలాంటి కిరికిరిలు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే తానేంట చూపిస్తానని హెచ్చరించింది.దీంతో ఈ విషయం హీరోకి తెలియడంతోనే వెంటనే ఆయన రంగంలో ఇక దిగతి దర్శకుడిని ఒప్పించాడుట. తాను చేయను అని చెప్పినప్పుడు ఇబ్బంది పెట్టకూడదని సర్ది చెప్పి బ్యాలెన్స్ షూటింగ్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా చూసినట్లు తెలుస్తోంది.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com